



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 30 జూలై 2025 పేజీలు 10


## రూ.5కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్న

# ఈగల్ టీమ్

### ముగ్గురు నిందితుల అరెస్టు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఎలైట్ యాంటీ డ్రగ్ ఫోర్స్ క్రాక్స్ ఇంటర్ స్టేట్ స్మగ్లియింగ్ రింగ్ ఈగల్ టీమ్ ఏంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి, ఏకంగా రూ. 5కోట్ల విలువైన 935 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని,ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఈగల్ డైరెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....డ్రగ్ ట్రాఫికింగ్ ఆపరేషన్ కింగ్ పిన్ ఫైనాన్షియర్ పవార్ కుమార్ బదు పాత నేరస్థుడు,ఇతను సతారాలో అరెస్టు కాబడినవాడు. గంజాయిని కమీషన్ ప్రాతిపదికకింద పనిచేస్తున్న డ్రైవర్ సమాధాన్ కాంతిలాల్ భిసే,లాజిస్టిక్ అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్ట్‌లో ఏస్కార్ట్‌గా విధులు నిర్వహించే వినాయక్ బాబా సాహెబ్ పవార్‌లు అరెస్టు కాగా, వారిలో మరోఇద్దరు పరారీలో ఉన్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ గ్యాంగ్ అంతాకల్సి ఒడిశాకు చెందిన పరారీఅయిన నిందితుడు గంగారామ్ చౌహాన్,విక్కీ సేర్‌లుకల్సి ముందుగా ఓ ఇన్నోవా కారును అద్దెకు తిరగుకుని, ఒడిశానుంచి గంజాయిని తక్కువ ధరకు దిగుమతి చేసుకుని,వాటిని రహాస్యంగా మహరాష్ట్ర నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రికి ప్రత్యేకంగా ఏవరికి అనుమానం రాకుండా గంజాయిని ప్లాస్టిక్ సంచుల్లో చుట్టి, డి.సి.ఎం. ఐషర్‌లో వేసి,దీనికి ఏస్కార్ట్‌గా కార్‌లో డి.సి.ఎం.ను ఫాల్లో అయ్యేవారని ఆయన చెప్పారు. ఈనెల 26వ తేదిన ఈగల్ యూనిట్ ఆర్ఎన్ సిసి ఖమ్మం,రాచకొండ నార్కొటిక్ పోలీస్ స్టేషన్‌వారికి లభించిన విశ్వాసనీయమైన సమాచారం మిగతా 2లో

# పనుల్లో ఎందుకు అలసత్వం

### నిధులు మంజూరైనా అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అధికారుల పై కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అసహనం వ్యక్తం చేశారు.మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎస్ ఎన్ డి పి, జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ అధికారులతో నియోజకవర్గంలోని సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని నాళాలు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకై గతంలోని 103 కోట్లు నిధులు కేటాయించిన పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై అసహన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రామారావు నగర్ నాల అభివృద్ధి విషయంలో అలాగే భరత్ నగర్ వద్ద నాల నిర్మాణంలో మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టక పోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కేపిహెచ్బి డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్లైన్ నిర్మాణం డ్రైనేజ్ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. కేపిహెచ్బి డివిజన్ లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని కెపిహెచ్బి లో ముఖ్యంగా హాస్టల్స్ వల్ల సమస్య తలెత్తుతుందని అన్నారు. ఎలాంటి పర్మిషన్స్ లేకుండా 1800 హాస్టల్స్ ఉన్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్ లు జాప్యం వహిస్తూ వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారని అన్నారు. అలాంటి వారిని బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని పేర్కొన్నారు. అధికారులు ఏదైనా వర్క్ స్టార్ట్ అయ్యే ముందు సమాచారం మిగతా 2లో

## వైఎంసిఏలో అక్రమ పార్కింగ్‌కు

# అడ్డుకట్ట వేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని వైఎంసిఏ చౌరస్తా లో నడిరోడ్డుపై వాహనాలు పార్కు చేస్తున్న ట్రాఫిక్ అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్రమ పార్కింగ్ లను నిరోధించాల్సిన ట్రాఫిక్ సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇటీవల వైఎంసిఏ చౌరస్తాను జిహెచ్ఎంసి మోడ్రనైజేషన్ పేరిట ఫుట్పాతులను విస్తరించడంతో వ్యాపారులు నిబంధనలకు నీళ్లు వదిలారు. దీంతో పాదాచారులకు ఫుట్పాత్ అసౌకర్యంగా మారడంతో ప్రధాన రోడ్డుపై నడుస్తున్నారు. వ్యాపార సముదాయాల ముందర వాహనాలను పార్కు చేస్తుండడంతో, ప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. కనుక ట్రాఫిక్ అధికారులు చౌరస్తాను నిరంతరం పర్యవేక్షిస్తూ వాహన పార్కింగ్ విషయంలో కఠిన నిబంధనలను అమలు చేయాలని పాదాచారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఫుట్పాతులపై వ్యాపారాల నిర్వహణను అడ్డుకుంటే పాదాచారులకు సౌకర్యవంతంగా ఉంటుందని పలువురు వెల్లడించారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో ఈ షాపుల ఎదుట నడిరోడ్డుపై జరిపే పార్కింగ్ లతో వాహనదారులు, పాదాచారులు తీవ్ర సమస్యను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విషయంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కఠినంగా వ్యవహరించాలి. వైఎంసిఏ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఏ ఒక్క ట్రాఫిక్ పోలీసు అధికారి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్న అక్రమ పార్కింగ్, ఫుట్ పాత్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.

## వనస్థలిపురంలో పర్యటించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం డివిజన్ లో మంగళవారం జిహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి. కర్ణన్ పర్యటించారు. సందర్భంగా పలు కాలనీలలో సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వనస్థలిపురంలోని హుడా ఓపెన్ ఆడిటోరియంను పరిశీలించి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వనస్థలిపురంలో అత్యాధునిక ఆడిటోరియం భవనాన్ని నిర్మాణం చేయడానికి నిదులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే పరిశీలనకు విచ్చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మినీ ఆడిటోరియం భవన నిర్మాణం కోసం అధిక నిధులు కెటాయించాలని, అత్యాధునిక భవనం నిర్మాణం చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు. అనంతరం జోనల్ కమీషనర్‌తో పలు కాలనీలలో ఉన్న సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ మల్లికార్జునరావు, సర్కిల్ ఫోర్ ఎసిపి ప్రతాప్, క్రిష్టియన్ కాలనీ అధ్యక్షులు హరీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జం నరసింహులు ఫార్మసీ కాలేజ్ ఫర్ ఉమెన్ వారిచే హెల్త్ అవేర్ నెస్ క్యాంప్

● క్యాంపుకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన

● లైఫ్ స్టైల్ వ్యాధులు – వాటి నివారణ ● గట్ ఆరోగ్యం – పోషకాహార అవసరాలపై అవగాహన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబొజ్జం నరసింహులు ఫార్మసీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ అవేర్‌నెస్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఐఎస్ సదన్ లోని బొజ్జం నరసింహులు ఫార్మసీ కాలేజ్ ఫర్ ఉమెన్ యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండలపంలోని తంగడపల్లి గ్రామంలో క్యాంప్ నిర్వహించారు. క్యాంపుకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ క్యాంప్‌లో విధ్యార్దులు ప్రధానంగా రెండు విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. లైఫ్ స్టైల్ వ్యాధులు, వాటి నివారణ, గట్ ఆరోగ్యం, పోషకాహార అవసరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రామస్తులలో ఆరోగ్యంపై అవగాహన పెంచడం, జాగ్రత్త చర్యలు ద్వారా వ్యాధులను ముందే నివారించడల సామర్ధ్యం అందించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్వాగతించి అవసరమైన ఏర్పాట్లను చేయడంలో ముందుండి సహకరించిన చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్‌కు న నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే సంకల్పంతో బి.ఎన్.పి.పి డబ్ల్యు ముందుకెళుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రోత్సహం, మార్గనిర్దేశం అందించిన బి.ఎన్.పి.పి డబ్ల్యూ ప్రిన్సిపాల్ డా. పి. మణిచంద్రిక, కాలేజ్ మేనేజ్‌మెంట్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాపకులు, విధ్యార్దులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదేశాలతో.... రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగింపు





కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ప్రశాంతినగర్ కాలనీ పలు కాలనీలలో సీసీ రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలను తొలగించి క్రమబద్ధీకరించాలని కార్పొరేటర్ రాగం విద్యుత్ అధికారి ఏఈ ని ఆదేశించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఏఈ వెంటనే సిబ్బందిని పంపి విద్యుత్ స్తంభాలు తొలగించి, నూతన స్తంభాలను ఏర్పర్చే విధంగా క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. విద్యుత్ స్తంభాల క్రమబద్ధీకరణ పనులను కార్పొరేటర్ ఆదేశాల మేరకు స్థానిక హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతల తప్పనిసరి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతల నిర్మా ణం తప్పనిసరి అని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బాలసర స్వతి నగర్ లో రూ 50 వేల అంచనా వ్య యంతో నూతనంగా చేపట్టనున్న ఇంకుడు గుంత నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ, వర్షపు నీటి భూమిలోకి పంపి భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్క రూ తమ ఇంట్లోని ఖాళీ స్థలంలో 'ఇంకుడు గుంత' నిర్మాణం చేసుకుంటే ఇక మీ ఇంటి అవసరాలకు సరిపోయే నీరు పుష్కలంగా లభ్యమవుతుందని తెలిపారు. వర్షాకాలంలో నీటిని వృధాగా మురికి గుంతల పాలు కాని వ్వకుండా ఇంకుడు గుంతలోకి మళ్లించి తద్వారా భూగర్భ జలాలు పరిరక్షిస్తే ఎండా కాలంలో మీ ఇళ్ళలో కూడా బోర్లు ఎండిపోవ ని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మాణంపై దృష్టి సారించాలని కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలో 11 లక్షల రూపాయలతో పూర్తి పనులు చేపట్టనుండగా, దాదాపు రూ 50 వేలతో బాలసరస్వతి నగర్ లో ఇంకుడు గుంత నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్బంగా స్థానికులు మాట్లా డుతూ...కాలనీలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను రోడ్లపై పారేసి వెళ్తున్నారని తద్వారా అపరిశుభ్రత, దుర్వాసన వెలువ డుతుందని వాపోయారు. దీనికి వెంటనే స్పందించిన శ్రవణ్, అక్కడే ఉన్న శానిటరీ అధికారి శ్రీనివాస్ తో మాట్లాడి, ఈ రోడ్డుపై చెత్త పారవేయవద్దని, చెత్త వేస్తే జరిమానా, జైలు శిక్ష విధిస్తామని జీహెచ్ఎంసీ తరుపున హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయించారు. అలాగే కాలనీలో స్ట్రీట్ లైట్స్ సమస్యను పరి ష్కరించాలని స్థానికులు కోరారు.ఈ సమస్య ను పరిష్కరించాలని కార్పొరేటర్, ఎలక్ట్రికల్ ఏ.ఈ వెంకటేష్ ను ఆదేశించారు. అదే విధం గా ఈ కాలనీలో పోలీస్ పెట్రోలింగ్ ను ఏర్పా టు చేయాలని కార్పొరేటర్, ఎస్ ఐ శంకర్ ను ఫోన్ చేసి కోరారు. ఈ సందర్భంగా తమ కాలనీలో నాలా పనులను పూర్తి చేసినందు కు బాలసరస్వతినగర్ ప్రజలు, కార్పొరేటర్ శ్రవణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో డిఈ మహేష్, ఏఈ నవీన్, ఏఎంఓ హెచ్ మంజుల, శానిటరీ సూపర్ వైజర్ శ్రీని వాస్, ఎస్ ఎఫ్ ఏ గిరి, కాలనీ వాసులు ప్రవీణ్ యాదవ్,జైకృష్ణ, షాలిని, నరేష్, అనురాధ, వెంకట్, సుభద్ర, శ్రీనివాస్, రవి, సుబ్బారావు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## కైదమ్మకుంట చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనం లో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను శనివారం ఇరిగేషన్ ,రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మకుంట చెరువు దశ దిశ మారుతుందని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.కైదమ్మకుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపచేయడం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని , ఏఈ శ్రీనివాస్,సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మణికొండలో వాటర్ ట్యాంకర్ ఢీకొని మహిళ మృతి





రాయదుర్గం,మేజర్ న్యూస్ : మణికొండ వద్ద మంగళవారం జరిగిన ఘోర ప్రమాదం వాటర్ ట్యాంకర్ స్కూటర్‌ను ఢీకొట్టడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండలో జరిగిన ఈ ప్రమాద ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మణికొండలో బీఆర్‌సీ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న షాలిని (30) ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్ వెర్ ఇంజనీర్ గా పనిచేస్తుంది. రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం తన కూతురిని శాలిని తమ పిల్లలను దర్గా క్రాస్ రోడ్డు వద్ద స్కూల్ బస్సు వద్ద వదిలి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో మణికొండ సుందర్ గార్డెన్ వద్ద షాలిని నడుపుతున్న స్కూటీ ఎదురుగా వస్తున్న %ూ12ఖజ%8757 నెంబరు గల వాటర్ ట్యాంకర్ ఢీకొట్టింది. దీంతో తీవ్ర రక్తస్రావంతో షాలిని అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రూ.5కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్న ఈగల్ టీమ్



**మొదటి పేజి తరువాయి :**మేరకు పెద్ద మొత్తంలో డి.సి.ఎం.ఐషర్‌లో గంజాయిని తరలిస్తున్నట్లు తెలియడంతో, ఒక్కసారిగా తమ అధికార,సిబ్బంది అంతా అప్రమత్తం అయిందన్నారు. అక్రమంగా డిసిఎంలో తరలిస్తున్న గంజాయిని బాటా సింగారం ఫ్రూట్ మార్కెట్ జంక్షన్‌వద్ద తమ అధికార,సిబ్బంది మాటువేసి, చాకచక్యంగా గంజాయిని తరలిస్తున్న డి.సి.ఎం. వాహనాన్ని,ఇన్నోవా కార్‌ను స్వాధీనం చేసుకున్నట్లు,అందులోనున్న 455 ప్యాకెట్ల గంజాయినిమొత్తంకల్పి ఏకంగా 935 కిలోల మేరకు ఉందని,వాటిని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్టు చేసినట్లు,ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ కేసును ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వహించి పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకోవడంలో ఎంతో సాహసోపేతమైన పాత్రను పోషించిన టీమ్ డి.ఎస్.పి. శ్రీధర్,విజయ్,,ఇన్‌స్పెక్టర్ రవి, ప్రసాద్, ఎస్.ఐఔ.లు, టీమ్ రమేష్,డి.ఎస్.పి.–ఆర్.ఎన్.పి.లు,టీమ్‌లను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. వారికి ప్రత్యేకంగా కామెండేషన్ స్పెషల్ అప్రెసియేషన్‌ను అందజేస్తున్నట్లు డైరెక్టర్ పేర్కొన్నారు.

## పనుల్లో ఎందుకు అలసత్వం

**మొదటి పేజి తరువాయి :**ఇవ్వడం లేదని కార్పొరేటర్ల కు గౌరవం లేదని మండిపడ్డారు. కూకట్ పల్లి కి ఫండ్ విషయంలో అన్యాయం జరిగిందన్నారు. పక్క నియోజక వర్గంలో మంచి రోడ్లు తవ్వి రోడ్లు వేస్తున్నారు అని ఆరోపించారు. బాలనగర్ డివిజన్ ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడికక్కడ వీధి దీపాలు పునరుద్ధరించాలని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 80% పూర్తి చేసుకున్నామని అన్నారు. అలాగే వాటర్ వర్క్స్ పనులు 90% పూర్తి చేసుకున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోబట్టే నాడు నియోజకవర్గంలో కొంత మేర అయిన ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఎక్కడైనా నిధులు ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలని నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్ ,నాలాల విషయంలో అలసత్వం వహించవద్దని సూచించారు. అలాగే నూతనంగా మంజూరు అయిన పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు త్వరగా పూర్తిచేసి తదుపరి సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సభిహ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ , పగడాల బాబురావు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ, ఎస్ ఎన్ డి పి, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రమోద్ అన్న ఫలహారం బండి ఊరేగింపు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆదివారం రోజున ప్రమోద్ కుమార్ ఫలహారం బండి మారమ్మ ఆలయాన్ని మంత్రోత్సాహాలు, పోతరాజులతో, విద్యుత్ దీప అలంకరణలతో మేళతాళాల నడుమ ఘనంగా ఊరేగించారు. ఈ పూజ కార్యక్రమంలో ముప్పిడి కుంటుంబ సభ్యులు మరియు భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జులై 29 ): రమణా రెడ్డి నాయనమ్మ ఇటిక్యాల మాణిక్యమ్మ మంగళవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ లోని వారి నివాసంలో ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి సభ్యులు శ్రీనివాస గౌడ్, గుర్రం కేశవులు, ఆనంద్, యాదిలాల్, మధు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గూడూరు శ్రీనివాస్ ను చేనేత కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలి

### చేనేత విభాగం తరపున తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ నటరాజన్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వినతి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 29):చేనేత కార్పొరేషన్ చైర్మన్ గా గూడూరు శ్రీనివాస్ ను నియమించాలని మంగళవారం రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ చేనేత విభాగం తరపున తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, భగవాన్, నరసింహారావు, అంకం శ్రీనివాస్, భోగ జగదీష్, పరమేశ్వర్, నరేందర్, వెంకటేశ్వర్లు, కర్ణాకర్, రాందాస్, పరమేష్, సదానందం, శ్రీనివాస్, నారాయణ, చేనేత విభాగం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గము ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మంగళవారం రోజున బౌద్ధనగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. తెదేపా బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగె ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెదేపా నాయకులు నాయకురాళ్లు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వెంకటస్వామి, పొట్టి శ్రీను, చంద్రమోహన్, మురళికృష్ణ, చిరంజీవి రాజు, కట్ట రాములు, శ్రీను యాదవ్, రాజు, శంకర్, డెంటల్ ప్రవీణ్, సాయిరాం, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాగ దేవతకు పూజలు...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నాగుల చవితి పురస్కరించుకొని గాంధీనగర్ డివిజన్ లోని పీపుల్స్ పార్క్ నాగదేవత దేవాలయంలో ముచ్చకుర్తి ప్రభాకర్ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారికి అభిషేకాలు నిర్వహించిన ముషీరాబాద్ శాసన సభ్యులు శ్రీ ముఠా గోపాల్, యువ నాయకుడు ముఠా జయసింహ, ఉచ్చ కుర్తి పద్మ ప్రభాకర్, వంశి, రాజేశం, ఆలయ పూజారి శ్రీనివాస్ పెద్ద ఎత్తున మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాద్ అందజేశారు.

# అంతా స్క్రీన్ మాయా...!

▸▸ చందమామ రావే.. రోజులు పోయాయి.. ▸▸ స్మార్ట్ ఫోన్ చూపిస్తూ గోరుముద్దలు తినిపించే రోజులొచ్చాయి..

▸▸ దీని ఫలితంగా ఆరేళ్లలోపు చిన్నారుల్లో వింత ప్రవర్తన ▸▸ ఒంటరితనం, చిరాకు, ఒత్తిడి వంటి లక్షణాలు ఎక్కువ సమయం స్క్రీన్ టైమ్ కే.. ▸▸ భవిష్యత్తులో ప్రమాదమంటున్న వైద్యులు ▸▸ రక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని సూచన

సిటీ బ్యూరో, జూలై 29: ముద్దు ముద్దు మాటలు.. బుడిబుడి అడుగులు.. చేతికి దొరికింది నోట్లో పెట్టుకోవడం, లేకపోతే పగులగొట్టడం.. ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరగా పడవేయడం.. ఏడవడం.. నవ్వడం... ఇదంతా చిన్నపిల్లల అల్లరి. భవిష్యత్తులో ఈ అల్లరి చేష్టలు మధుర జ్ఞాపకాలుగా మిగిలిపోతాయోమో అని మానసిక వైద్యనిపుణులు ఆందోళన చెందుతున్నారు. స్మార్ట్ ఫోన్ల ప్రభావం, యాంత్రిక జీవితానికి అలవాటు పడిన తల్లిదండ్రుల వైఖరితో ఎప్పుడో వృద్ధాప్యంలో గడపాల్సిన ఒంటరితనాన్ని పుట్టగానే అనుభవిస్తున్నారు. చందమామను చూపిస్తూ కాకుండా స్మార్ట్ ఫోన్లను చూపిస్తూ గోరుముద్దలు పెడితే ఇటువంటి ఉపద్రవాలే వస్తాయన్న సంగతి తల్లిదండ్రులకు ఎప్పుడు గుర్తుకువస్తుందో వేచి చూడాలి.

స్మార్ట్ఫోన్ల ప్రభావం కౌమార, యవ్వన దశలో ఉన్న వారిపై ప్రభావం చూపుతుందని ఇప్పటివరకు విన్నాం. కానీ దాని ప్రభావం చిన్నారులపై కూడా పడిందనే, కఠోర సత్యం పరిశోధనల్లో తేలింది. దీంతో వారి ప్రవర్తన, నడవడికల్లో తీవ్ర మార్పులొచ్చాయి. పిల్లులి ఏడ్చినా.. మారం చేసినా వారి చేతికి ఫోన్ ఇవ్వడం వల్ల ఇటువంటి ఉపద్రవం వచ్చిందని వైద్యులు చెబుతున్నారు. ఇదేమి పట్టణాలకు మాత్రమే పరిమితం కాలేదు.. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చిన్నారులు సైతం వీటికి బానిసలయ్యారు. బాధాకరమైన విషయం.. తల్లిదండ్రులు కూడా దీనిని గుర్తించలేక పోతున్నారు. పైగా తమ పిల్లవాడు అల్లరి చేయకుండా బుద్ధిగా ఉంటాడని వాడికి ఫోను ఉంటే చాలని తల్లిదండ్రులే గొప్పగా చెప్పుకోవడం మరో విడ్డూరం. ఇటీవల కాలంలో పిల్లల మానసిక పరిస్థితిపై ఢిల్లీలో ఓ సెమినార్ జరిగింది. ఇందులో ఢిల్లీకి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రియాంక్ జైన్ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఆమె ఏమన్నారంటే.. డిజిటల్ బేబీలుగా పుడుతున్న ప్రస్తుత తరానికి ఊహ రాగానే వారి చేతికి ఫోను అందించి వారి జీవితాల్ని మొగ్గదశలోనే నాశనం చేస్తున్నారు. ఈ మధ్యనే మూడేళ్ల మనవడిని తీసుకుని తన స్నేహితురాలునా వద్దకు వచ్చింది. పిల్లవాడు చాలా మౌనంగా ఉన్నాడు. ఏదైనా మాట్లాడాలని చూస్తే చిరాకుపడుతున్నాడు. తనకు ఇష్టమైన మ్యూజిక్, డైలాగ్ వంటివి వినిపిస్తే రియాక్ట్ అవుతున్నాడు. ఇదంతా నాకు కాస్త విభిన్నం' అనిపించింది.. మరుసటి రోజు వైద్య పరీక్షలు నిర్వహించాం. రోజుకు సగటున దాదాపు 10 గంటల వరకు పిల్లవాడు టీవీ, ట్యాబ్లు, మొబైల్ వంటివి చూడటం వల్ల అతని మెదడులో అనేక మార్పులను గమనించాం... అని వివరించారు.

**స్వచ్ఛంగా మాట్లాడలేక పోవడం......**

పిల్లలు ఆదేపునిగా స్క్రీన్ టైమ్లో గడపటం వల్ల ఆయా స్క్రీన్లలో చూసిన విషయాలు మినహా వారి మెదళ్లలో ఇంకేమీ ఉండటం లేదు. తలనొప్పి, వెన్నుముక నిటారుగా లేకపోవడం, స్వచ్ఛంగా మాట్లాడలేక పోవడం, కంటికి ఇబ్బందులు వంటి ఆరోగ్యపరమైన సమస్యలు తోపాటు, రానున్న రోజుల్లో పెద్దలకు దూరంగా ఉండటం, తమకు ఎలక్ట్రికల్ వస్తువులు ఇచ్చిన వారి పట్ల కృతజ్ఞతా భావం, ఊబకాయం, ఫోన్లలో ఆడే గేముల్లో రివార్డులు వస్తే అమితంగా సంతోషపడటం, ఒంటరిగా గడపాలనే ఆలోచనలు వంటి మానసిక సమస్యలను గుర్తిస్తున్నాం.

**స్క్రీన్ టైమ్స్ అంటే......**

ఒక రోజులో టీవీలు, మొబైల్, ట్యాబ్లు, కంప్యూటర్లు వంటి వాటిని చుస్తూ గడపడాన్ని ఆ రోజుకు స్క్రీన్ టైమ్స్ అంటారు. ఒక రోజులో సగటు మనిషికి 4 నుంచి 5 గంటల మాత్రమే స్క్రీన్ టైమ్ ఉండాలి. కానీ పిల్లలే రోజుకు దాదాపు 10 గంటల వరకు స్క్రీన్ కే కేటాయిస్తున్నారు. ఇక పెద్దల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

**గుర్తించడం ఎలా.........??**

ఒత్తిడికి లోనైన పిల్లల ప్రవర్తన వయస్సుల వారీగా విభిన్నంగా ఉంటుంది, ముఖ్యంగా స్క్రీన్టైమ్స్కు బానిసలై ఒత్తిడికి లోనైన మూడేళ్ల నుంచి ఆరేళ్ల మధ్యవయస్సు గలిగిన పిల్లలు తమ ఒత్తిడి దూరం చేసుకోవడానికి తమకు బాగా, దగ్గరివారిని, ఇష్టమైన వస్తువులను అలాగే పట్టుకుని కూర్చుంటారు. ఈ ప్రవర్తన సాధారణం కంటే భిన్నంగా ఉంటుంది. ఆహారం తీసుకోవడం, నిద్రపోయే సమయాల్లో కూడా సమయాభావం పాటించరు. ఒకోసారి నిద్రలో లేచి కాసేపు నవ్వడమో.. ఏడవడమో చేసి ఆ తరువాత తిరిగి నిద్రకు ఉపక్రమిస్తారు. ఎక్కువ భయపడటం, మారం చేయడం, పెద్దవారితో వాదించడం, ఆటలు ఆడకపోవడం వంటి లక్షణాలు వీరిలో కనబడతాయి. మన ఇంట్లో ఉన్న పిల్లలకు ఇటువంటి లక్షణాలు కనబడితే జాగ్రత్త పడితే మంచిది.

**ప్రతి 10 మందిలో 8 మంది.......**

మూడు నుంచి ఆరేళ్ల వయసు గల్గిన ప్రతి 10 మంది పిల్లల్లో 8 మంది అధికంగా స్క్రీన్టైమ్స్ గడపటం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని ప్రముఖ లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ విద్యారాజు వెల్లడించారు. మిగిలిన వారికి స్మార్ట్ఫోను అందుబాటులో లేకపోవడం వల్ల వారిలో కొంత చురుకుతునం కనబడుతుందని, కాకపోతే టీవీ అందుబాటులో ఉండటం వల్ల వారు కొంతమేర మానసిక ప్రశాంతతకు దూరమవుతున్నారని పేర్కొన్నారు.

**అల్లరే ఆయుష్షు..**

ఏడేళ్లు కాపాడితే మొక్క కూడా మహా వృక్షమై తరతరాలకు నీడనిస్తుంది అని మహాత్మా గాంధీ. చెప్పిన మాటలు పిల్లలకు కూడా అన్వయించాల్సి బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. అల్లరి చేయడం లేదు అనే విషయాన్ని మానసిక లోపంగా గుర్తించాలే తప్ప గొప్పగా భావించకూడదు. ఏడిస్తే, అన్నం తినకపోతే చేతికి ఫోన్లు ఇవ్వడం మానేసి ఎత్తుకు తిప్పుతూ బయట ప్రపంచాన్ని పరిచయం చేయాలి. ఖాళీ సమయాల్లో వారిని ఇతర పిల్లల మధ్యలో గడిపేలా చేయాలి. అల్లరి అనేది పై పిల్లలకు ఏది తినాలో, వేటితో అడుకోవాలో, తన చేతుల్లోని ఇతరులకు పంచడం వంటి విషయాలను నేర్చుకుంది ఇలాంటి చర్యల వల్ల మెదడులో అన్ని నాడీకణాలు చురుగ్గా పనిచేస్తాయి. ఏ కదలిక లేకుండా పిల్లలు కూర్చోవడం వల్ల తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుదేమోగాని చిన్నారుల్లో మాత్రం శారీరక, మానసిక ఎదుగుదల ఉండదన్న సంగతితో పాటు, అల్లరే ఆయుష్షు, ఆరోగ్యం అని ప్రస్తుత తరం తల్లిదండ్రులు గుర్తించుకోవాలి.

**సమాజంతో మమేకం కావాలి......**

ఊహ తెలిసిన నాటినుంచి పిల్లలకు సమాజంతో సంబంధాలు ఏర్పరచాలి. జ్ఞానాన్ని సంపాదించాలంటే సమాజంతో మమేకం తప్ప మరే మార్గం లేదు, ఫోన్లు, ట్యాబ్లు ప్రస్తుత. తరానికి శాస్త్రంలా మారాయి. వీటి వల్ల చిన్న పిల్లలకు పెద్దగా ఒరిగేది ఏమీ లేకపోయినా శారీరక, మానసిక వ్యాధుల బారిన పడతారు. పెద్దలకు, సమాజానికి దూరంగా ఉంటారు. చిన్నవయస్సులో ఒత్తిడి అనే మహమ్మారి బారిన పడతారు. ఇక ఊబకాయం, తలనొప్పి, కంటి చూపు మందగించడం వంటి వాటి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

ఏది చెబితే అదే నేర్చుకుంటారు.పిల్లలకు ఆటలు, పాటలపట్ల ఆసక్తిని పెంచే విధంగా తల్లిదం డ్రులు కృషి చేయాలి. చిన్న పిల్లలు మనం ఏది చెబితే అదే నేర్చు కుంటారు. అవే వారి మెదళ్లల్లో నాటుకుపోతాయి. ముఖ్యంగా ఫోన్లల్లో ఉండే మంచి చెడులను విశ్లేషించే శక్తి వారికి ఉండదు. అందుకే ఫోన్లు వారికి అందించకూడదు. ఆసలు వారు పక్కన ఉన్నప్పుడు పెద్దవారు కూడా ఫోన్లను దూరంగా ఉంచి పిల్లలతో గడపాలి. **– చింతపల్లి వెంకట నర్సింహ్మారెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ , హైదరాబాద్**

## మృతుడి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ఆర్థిక సహాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ జూలై 29): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చందిన బండ యాదయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి స్థానికులతో కలిసి యాదయ్య మృతదేహానికి పూలమాల వసి నివాళులర్పించారు.

IN THE COURT OF THE HON' BLE PRL JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT: HAYATHNAGAR
0.S.NO. 588 OF 2025
BETWEEN:
1. Kavadapu Jaya, W/0. Late Kavadapu Janga Reddy, Aged about 53 years, Occ: House Wife 2. Kavadapu Saideep ,S/o. Late Kavadapu Janga Reddy, Aged about 34 years, occ: Student 3. Kavadapu Lokesh Reddy , S/o. Late Kavadapu Janga Reddy, Aged about 26 years, occ: Student, All are R/O. H.NO. 11-11-129/4/B, Road No. 4 Sowbhagyapuram colony, Ranga Reddy District, Presently Residing at H.No. 8-71, Upperguda village, Koheda, Ranga Reddy District ...Plaintiffs
AND
1. M.R.O. Hayathnagar
2. All concerned ..Defendants
TO,
All concerned
Please take notice that the above plaintiffs have filed the above suit for Declaration to declare the plaintiffs are the legal heirs of the Late Kavadapu Janga Reddy S/0. Kavadapu Ranga Reddy died intestate on 16-8-2018 and to declare the plaintiffs are the Successors of deceased Late Kavadapu Janga Reddy S/0. Kavadapu Ranga Reddy who died intestate on 16-8-2018 and the above case is posted on 18-8-2025 - at 10-30 a.m.
That if any person or persons having any objections, claims, interest they may appear before the Hon'ble Prl JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS; R.R. DIST, AT: HAYATHNAGAR, either in person or through an Advocate on 18-8-2025 at 10-30 a.m., failing which the matter will be decided basing on the documents available on record.
Y.AMARENDER REDDY,
K.KOTESHWER REDDY,
T.SAILAJA RANI & K.GOPAL
ADVOCATES
Office: Plot No. 94, B.N.Reddy Colony
Vanasthalipuram, Hyderabad-500070
PH.NO 9848845566

## సైదాబాద్ శంకేశ్వర్ బజార్‌లో విఘ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
## చండీ హెూమం, లలితాసహస్రనామ పారాయణం, లక్షపుష్పార్చన, అన్నప్రసాద వితరణ





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శంకేశ్వర్ బజార్ క్రాస్‌రోడ్ సైదాబాద్ పరిధిలోని శ్రీ భవానీ శంకరాలయం మరి యు పోచమ్మ ఆలయా లలో ఉదయం 8:30 గం టల నుంచి విఘ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమా లు భక్తుల విశేష స్పందనతో ఉత్సాహభరితంగా సాగాయి. ఉదయం ప్రారంభమైన ఈ కార్యాచరణకు ముందుగా వేద మంత్రోచ్చారణల నడుమ చండీ హెూమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు ఆదికలశాన్ని ప్రతిష్ఠించి, ద్రవ్యాహుతులతో హెూమగుండాన్ని పవిత్రంగా మార్చారు. చండికా దేవిని ఆనందించించే మంత్రోచ్చారణల మధ్య సాగిన హెూమ కార్యక్రమంలో భక్తులు వ్యక్తిగత సంకల్పాలను ప్రకటించి ప్రత్యేకంగా పాల్గొన్నారు. శాంతి, ఆరోగ్యం, కుటుంబ క్షేమం, ధనసౌఖ్యాలు లభించాలనే ఆకాంక్షలతో పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. హెూమానంతరం శ్రీ లలితా సహస్రనామ పారాయణం విశేషంగా సాగింది. మహిళల ఆధ్వర్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో పారాయణంలో పాల్గొని దేవీ మహిమను వర్ణిస్తూ దివ్య వాతావరణాన్ని నెలకొల్పారు. పారాయణ గళాలు ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించగా, ప్రతి నామంతో అమ్మవారి అనుగ్రహాన్ని కోరుతూ పుష్పార్చనలు కొనసాగాయి. వెంటనే అనంతరంగా శ్రీ కనకదుర్గాదేవికి లక్షపుష్పార్చన కార్యక్రమం జరిగింది. మల్లె, గన్నేరు, గులాబీ, తులసి, శంఖపుష్పి వంటి పుష్పాలతో కనకదుర్గాదేవిని అలంకరించి, అర్చకుల ఆధ్వర్యంలో లక్షమంద పుష్పాలు సమర్పించడాన్ని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో అనుసరించారు. అమ్మవారి మూర్తి చుట్టూ పుష్పాల వెల్లువ పరవళ్లు తీరింది. ఆలయం నిండుగా పుష్పాల పరిమళం వ్యాపించి, ఆధ్యాత్మిక ఆరాధనకు కేంద్రంగా మారింది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకతగా నిలిపిన ఘట్టం అన్నప్రసాద వితరణ. హెూమానికి హాజరైన ప్రతి భక్తుడికి స్వచ్ఛమైన, సాంప్రదాయ భోజనం వడ్డించబడింది. వందలాది మంది భక్తులకు భోజనం అందించేందుకు వాలంటీర్లు ముందుండి సేవలు అందించారు. వృద్ధులకు, మహిళలకు ప్రత్యేక కూర్చోని వడ్డించే ఏర్పాట్లు చేశారు. ప్రసాదాన్ని స్వీకరించిన భక్తులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. సంఘ సభ్యులు పునీతంగా భావించిన ఈ అన్నదానం, ఆధ్యాత్మిక ఆచరణలో భాగంగా కొనసాగించాలనే సంకల్పంతో పూర్తయింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విఘ్నేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, యువవాలంటీర్లు ముందుండి భాగస్వామ్యమయ్యారు. వేడుకలు ఆచారానుసారం, సమయపాలనతో నిర్వహించబడడం విశేషంగా గుర్తించదగినది. చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో యువత చొరవ చూపింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు స్థానికులకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తులకు నీటిపానీయాలు, శాచ్ఛతమైన విరామవేదికలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక బలం ఇచ్చే విధంగా ఉండాలి. మన సంప్రదాయాల పరిరక్షణకు పునాది వేయాలి. భవిష్యత్తులో మరిన్ని సామూహిక హెూమాలు, పారాయణ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సంస్థ కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, విశేష భక్తజనం పాల్గొన్నారు. పూజా కార్యక్రమం ముగింపున నివాళి కార్యక్రమంగా అమ్మవారికి హారతులు ఇచ్చి, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ శ్రీచైతన్య స్కూల్‌లో ఘనంగా ప్రమాణ స్వీకార వేడుకలు









హైదరాబాద్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్‌లోని శ్రీచైతన్య స్కూల్‌లో మంగళవారం విద్యార్థుల ప్రమాణ స్వీకార వేడుకలు, విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్పెషల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ ప్రేమ్‌కుమార్ ఎంఎస్‌సి, బిఇడి విచ్చేయగా స్వాగత నృత్యాలతో కార్యక్రమం ప్రాంరభమైంది. పాఠశాల ఎన్నికలలో విజయం సాధించిన స్కూల్ క్యాబినెట్ విద్యార్థులకు గుర్తింపు చిహ్నాలు (బ్యాడ్జెస్) ఇన్స్‌పెక్టర్ ప్రేమ్‌కుమార్ బహుకరించారు. ఈసందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని, ఉత్తమ క్రమశిక్షణ కలిగియుండి, దేశానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిరోష మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యా సంస్థలు విద్యార్థులలో ఉండే నాయకత్వ లక్షణాలను గుర్తించేందుకు పాఠశాలలో ఎన్నికలు నిర్వహిస్తున్నాయని, చదువుతో పాటు విద్యార్థి బహుముఖ ప్రజ్ఞ కనబరిచే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులచే నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ పిరమిడల్ కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ప్రిన్సిపాల్ నిరోష క్యాబినెట్ విద్యార్థులచే ప్రమాణ స్వీకారం చేయించగా ఈకార్యక్రమంలో ఎజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, కో-ఆర్డినేటర్ జయకుమార్, డీన్ బ్రహ్మయ్య, ఫస్ట్ సి బ్యాచ్ ఇన్‌చార్జ రియాజ్, ఐపిఎల్ ఇన్‌చార్జ ప్రసాదరావు, ఎస్ బ్యాచ్ ఇన్‌చార్జ ప్రణీత్, పాఠశాల పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం సిసిఇ ఇన్‌చార్జ మోనిక పర్యవేక్షణలో ఆద్యంతం ఆహ్లాదంగా జరిగింది. అనంతరం ఇన్స్‌పెక్టర్ ప్రేమ్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ నిరోష దుశ్శాలువా కప్పి, మొక్కను అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఇమ్లీబన్ పార్క్‌లోని నాగదేవత ఆలయంలో ఘనంగా నాగుల చవితి పండుగ పూజలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః నాగుల చవితి పండుగను పురస్కరించుకుని మంగళవారం శివాజీ బ్రిడ్జి ఇమ్లీబన్ పార్క్‌వద్దగల చారిత్రాత్మకమైన నాగదేవత రేణుక ఏల్లమ్మ దేవాలయంలో నాగుల చవితి పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు నల్ల ఆశోక్ యాదవ్,ఉప్మేల కిషన్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజ కార్యక్రమంలో ఎం.పి. అనిల్‌కుమార్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్,జంగల్ విఠోబా దేవాలయం అధ్యక్షులు వి. కిషన్ యాదవ్,బి.జె.పి. గోల్కొండ జిల్లా మాజీ అధ్యక్షులు వి. పాండు యాదవ్,వి.సాయిరాం యాదవ్,శైలేందర్ యాదవ్‌తోపాటు వివిధ పార్టీల నేతలు,మహిళలు పాల్గొని నాగ దేవతకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలు ప్రత్యేకంగా పాము పుట్టలో పాలు పోసి,మరికొందరు గుడ్లనుకూడ సమర్పించి ఘనంగా పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు.. అనంతరం భక్తులందరికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## జిహెచ్ఎమ్‌సి ఎంటమాలజీ సిబ్బందికి పిపిఈ కిట్ల పంపిణీ

### తమ ఆరోగ్యాలు కాపాడుకుంటు - పరిసరాల పరిశుభ్రత కోసం పని చేయండి
### కిట్ల పంపిణీ కార్యక్రమంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్‌పరిధిలోని జిహెచ్ఎ మ్‌సిఎం టమాలజీ సిబ్బందికి ప్రభుత్వం అందిస్తున్న పిపిఈ కిట్లను మంగళవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ ఎంటమాలజీ సిబ్బంది నిరంతరం ప్రజల ఆరోగ్యం, రక్షణ కోసం పని చేస్తున్న సిబ్బందికి వారి ఆరోగ్యం కూడా కాపాడుకునేందుకు ఈ పిపిఈ కిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంటమాలజీ ఎఈ రవీందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



హయత్ నగర్, మేజర్ న్యూస్: సిపిఐ రంగారెడ్డి జిల్లా 17వ మహాసభను జయప్రదం చేయాలని మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రు నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజా, కార్మిక సమస్యలపై ఎన్నో పోరాటాలు చేస్తూ ప్రజాదరణ పొందిన పార్టీ సీపీఐ అని తెలిపారు. దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రంగారెడ్డి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.

## నాగరికత ప్రయాణానికి ప్రతిబింబం సినారే

### ఘనంగా సినారే 94వ జన్మదినోత్సవ వేడుకలు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 29 : స్వర్గీయ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణ రెడ్డి నాగరికత ప్రయాణానికి ప్రతిబింబం అని ఆయన సాహిత్య రంగానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. డా. సి. నారాయణ రెడ్డి 94వ జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా డా .నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమంలో సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ పాల్గొని నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వంభర డా. సి. నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ అస్సామి కవి నీలిమ్ కుమార్ కు ఐదు లక్షల నగదు తో పాటు పురస్కారాన్ని ప్రదానం చేశారు. అనంతరం స్వర్గీయ డా . సి. నారాయణరెడ్డి రచించిన కొత్త పుస్తకం "భలే శిష్యులు" ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గవర్నర్ కృష్ణదేవ వర్మ మాట్లాడుతూ.. సినారె తెలుగు సాహిత్య రంగంలో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. సీనారే అద్భుతమైన శక్తి అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ పూర్వ అధ్యక్షులు రిటైర్డ్ ఐపీఎస్ చెన్నూరి ఆంజనేయ రెడ్డి, ప్రముఖ సాహితీవేత్త డా. పత్తిపాక మోహన్ సభా నిర్వహణ చేశారు. సభకు ముందు సినారె రచించిన నాగార్జున సాగరం కావ్యం ఆధారంగా రూపొందించిన నృత్య రూపక ప్రదర్శన ఆకట్టుకుంది.

# రోగనిరోధక శక్తిని నిలబెట్టుకోవాలి...

▶▶ పాఠశాల వయస్సులో బూస్టర్ షాట్లు అందించటం అత్యంత కీలకం ▶▶ కిమ్స్ కడల్స్, చీఫ్ నియోనాటాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్


కిమ్స్ కడెల్స్, చీఫ్ నియోనాటాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్

సిటీ బ్యూరో, జూలై 29: దేశంలో ఇటీవలి కాలంలో చిన్న పిల్లలకు టీకా కవరేజ్ పరంగా గణనీయమైన విజయాన్ని సాధించిందని బాల్యంలోనే టీకాలు ఎక్కువగా తీసుకోవడం కనిపిస్తోందని కిమ్స్ కడెల్స్, చీఫ్ నియోనాటాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్ తెలిపారు. ప్రజారోగ్య నిపుణులు టీకా షెడ్యూల్‌లో ఒక కీలకమైన విండో తరచుగా గుర్తించబడదని, డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్ (డిటిపి), పోలియో బూస్టర్ మోతాదు 4%-%6 సంవత్సరాలలో సిఫార్సు చేయబడిందని గుర్తు చేశారు. చిన్న వయసులో అందించబడిన టీకాల వల్ల కలిగే రోగనిరోధక శక్తి, ప్రారంభ సంవత్సరాల్లో బలంగా ఉన్నప్పటికీ, కాలక్రమేణా తగ్గుతుందని, ఒక చిన్నారి పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే సమయానికి, ఈ వ్యాధులకు వ్యతిరేకంగా వారి యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నట్లు పేర్కొన్నారు.

4-6 సంవత్సరాల వయస్సు అనేది పిల్లలకు టీకాల నుండి రక్షణ తగ్గడం ప్రారంభించే వయసని శాస్త్రీయంగా గుర్తించబడింది అని వెల్లడించారు. ఈ దశలో డిటిపి పోలియో బూస్టర్‌లను అందించడం ద్వారా రోగనిరోధక శక్తిని పునర్నిర్మించగలమని అన్నారు.

ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (%చీఖ%) 6, 10 నుంచి 14 వారాల వయస్సులో డిటిపి టీకాను, ఆ తర్వాత 16%-%24 నెలల వయస్సులో బూస్టర్‌ను, 6 నుంచి 14 వారాల వయస్సులో 2 పాక్షిక మోతాదుల పోలియోను సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. టీకా వేయడం అనేది ఒక సారి మాత్రమే జరిగే పని కాదని, ఇది ఆరోగ్యంగా ఉండటానికి మనం అనుసరించాల్సిన విధానమన్నారు.

# ఘనంగా సింగరేణి సిఎండి బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

▶▶ నిజాం కళాశాల, సిటీలోని వివిధ ఎస్టీ హాస్టల్లో పుస్తకాల పంపిణీ ▶▶ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహణ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సింగరేణి సీఎండి , చైర్మన్ బలరాం నాయక్ జన్మదినాన్ని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ చౌహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిజాం కళాశాల, సిటీలోని వివిధ ఎస్టి గర్ల్స్ హాస్టల్లో విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్ ను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్, సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క స్ఫూర్తితో ఒక నిరుపేద తండా నుంచి అనేకమైన సమస్యలను ఎదుర్కొని ఒక డైనమిక్ ఆఫీసర్ గా ఉన్నతమైన స్థానానికి ఎదిగాడని వివరించారు. నేడు సింగరేణి లాంటి సంస్థను ఎంతో బలోపేతం చేసి ప్రభుత్వానికి లాభాల దిశగా తీసుకపోవడం , ఎన్నో చెట్లు నాటి ఒక ట్రీ మ్యాన్ గా అందరికీ ఆదర్శంగా నిలిచారని కీర్తించారు. ఎంతో మంది నిరుపేద బిడ్డలకు సింగరేణిలో అండగా ఉంటూ, నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ ఒక డైనమిక్ ఆఫీసర్ గా ఉన్నటువంటి బలరాం నాయక్ జీవితము అందరికీ ఆదర్శమని డాక్టర్ వెంకటేష్ చౌహన్ అన్నారు. యువ తెలంగాణ పత్రిక చైర్మన్ డా.మెండం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. బలరాం నాయక్ యువతకు ఒక ఆదర్శవంత మైనటువంటి ఐకాన్ అన్నారు. ఎంతోమందికి స్ఫూర్తి దాయకమని



అటువంటి వ్యక్తి జన్మదిన మాకు పండుగ రోజు గా తెలిపారు. వారి సేవలు ప్రభుత్వానికి , అట్టడుగు వర్గాలకు ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఐతరాజు అభేందర్, దళిత యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండ్రపల్లి రమేష్, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శ్రీమాన్ నాయక్, గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు శంభు నాయక్, రాజశేఖర్, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగండి

## సార్వత్రిక మానవ విలువలపై గీతంలో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసిన గౌతమ్ రెడ్డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: విద్యార్థులు విలువలకు పెద్దపీట వేసి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సీఐఐ తెలంగాణ ఉపాధ్యక్షుడు, రీ-సస్టైనబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎం. గౌతమ్ రెడ్డి హితబోధ చేశారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ లోని తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ఉద్దేశించిన మంగళవారం ఆయన సార్వత్రిక మానవ విలువల పై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.మానవ విలువల యొక్క నాలుగు ప్రధాన స్తంభాలు- నైతిక, సామాజిక, వ్యక్తిగత, ఆధ్యాత్మిక లతో కూడిన బాధ్యతాయుతమైన,దయగల వ్యక్తులను నిర్మించడం యొక్క ప్రాముఖ్యతను గౌతమ్ వివరించారు.నిజాయితీ, సమగ్రత, న్యాయబద్ధత, జవాబుదారీతనం వంటి నైతిక విలువలు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని చెప్పారు. గౌరవం, సానుభూతి, సహకారం, సహనం వంటి సామాజిక విలువలు సామరస్యపూర్వక జీవనానికి అవసరమన్నారు.వ్యక్తిగత వృద్ధి, ఆత్మగౌరవం, ఆశయం, పట్టుదల వంటి వ్యక్తిగత విలువలను ఆచరించాలని సూచించారు. కరుణ, క్షమ, వినయం, మానవత్వం, సానుభూతి వంటి మతంతో సంబంధంలేని ఆధ్యాత్మిక విలువలు వినయాన్ని పెంపొందిస్తాయని గౌతమ్ రెడ్డి చెప్పారు. స్థిరత్వం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్డీజీలు) మద్దతు ఇవ్వాలని గీతం బీటెక్ విద్యార్థులకు గౌతమ్ సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలని, మనకు అందుబాటులో ఉన్న వనరులను అవసరమైన మేరకు ధర్మబద్ధంగా, భవిష్యత్తు తరాలను కూడా దృష్టిలో పెట్టుకుని వినియోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఆహారాన్ని అవసరమైన మేరకు తృప్తిగా భుజించాలని, ఎట్టి పరిస్థితులలోనూ వృధా చేయకూడదన్నారు. మెరుగైన భవిష్యత్తు కోసం పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించాలని ఆయన కోరారు. బీటెక్ విద్యార్థులు గీతంలో గడిపే నాలుగేళ్లు పరివర్తన కలిగించే కాలం అవుతుందని, వ్యక్తిగత సంతృప్తిని సాధించడానికి, సమాజానికి సానుకూలంగా దోహదపడటానికి ఈ విలువలకు అనుగుణంగా జీవించాలని గౌతమ్ రెడ్డి సూచించారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి అతిథిని సత్కరించి, స్వాగతించగా, ఈ కార్యక్రమాన్ని బీటెక్ తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి. త్రినాథరావు సమన్వయం చేశారు.

# రచయిత్రి నర్మదా రెడ్డికి సన్మానం...

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గాయని ప్రపంచమంతా పర్యటించి పర్యాటక స రచయిత్రి గా పలు పుస్తకాలు రాసిన రైటర్ నర్మదా రెడ్డి ని త్యాగరాయ గానసభలో ఆత్మీయంగా సత్కరించారు.కళా నిలయం సంస్థ ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.దాశరథి సినారే మహాకవుల జయంతులను పురస్కరించుకుని సినీ సంగీత విభావరి నిర్వహించారు. బీజేపీ నేత వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరైనారు.సింగర్ రైటర్ నర్మదారెడ్డి ని సత్కరించారు. కళా నిలయం సురేందర్ పుష్పలత ఈ వే డు క ను నిర్వహించారు.



# రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తా

## కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనంత సరస్వతి నగర్ కాలనీలో అపరిష్కృతంగా ఉన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తెలిపారు. మంగళవారం అనంత సరస్వతీ నగర్ కాలనీ వాసులు, కార్పొరేటర్ కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం సమర్పించారు. తమ కాలనీలో నేటికీ రోడ్లు, డ్రైనేజీ పనులు పెండింగ్ లో ఉన్నా యని వాటి త్వరగా పూర్తి చేయాలని కాలనీ అసోసియేషన్ సభ్యులు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో అనంత సరస్వతీనగర్ కాలనీ అధ్య క్షుడు సిక్కా ప్రభాకర్ గౌడ్, సభ్యులు యాద గిరి, ఐఎన్ ఆర్ కుమార్, సత్తయ్యగౌడ్, ఇంద్ర సేనారెడ్డి, మల్లేష్, మల్లికార్జున్, రాజు, వెంకట రత్నం, కాంగ్రెస్ నాయకులు బాబు, ఉమేష్ సింగ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గం లోని గాంధీనగర్ డివిజన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీనగర్ డివిజన్ రాంనగర్ , కవాడిగూడ, బోలక్పూర్, డివిజన్లో వారు దరఖాస్తు చేసుకున్న సీఎం రిలీఫ్ ఫండ్ మొత్తం 6 , లక్ష 36వేల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, వివిధ డివిజన్లో ప్రెసిడెంట్లు రాకేష్ కుమార్, శంకర్ ముదిరాజ్, కార్యదర్శులు, శ్రీకాంత్, సాయి కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్, ముచ్చ కుర్తి ప్రభాకర్ , ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ఆకుల శ్రీనివాస్, పూన్న సత్యనారాయణ, ఎస్టీ ప్రేమ్, కేశవపురం అరుణ్, గడ్డమీద శ్రీనివాస్, గోక నవీన్, ముదిగొండ మురళి, హనుమంతు, కిరణ్ కుమార్, దేవయ్య, సంతోష్, ప్రభాకర్, వేణు, చందు, నితిన్, పాండు, మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సప్త మోక్ష క్షేత్ర రైల్వే యాత్ర పోస్టర్ ఆవిష్కరణ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహాలయ పక్ష అమావాస్య సందర్భంగా రైల్వే టూర్ టైమ్స్ పక్షసప్త మోక్ష క్షేత్ర రైల్వే యాత్రను నిర్వహిస్తున్నట్లు రైల్వేస్ టూర్ టైమ్స్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పదిహేను రోజుల ఇండియన్ రైల్వేస్ టూర్ టైమ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. మంగళ వారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో టూర్ టైమ్స్ డైరెక్టర్ విగ్నేష్, మేనేజర్ సంతోష్, యాకేష్ లు యాత్ర విశేషాలను మీడియాకు వివరించారు. సెప్టెంబర్ 9 నుంచి 15 రోజులపాటు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఉజ్జయిని, ఓంకారేశ్వర్, ద్వారక, సిద్ధపూర్, మధుర ,అయోధ్య, ప్రయాగ్రాజ్, వారణాసి, గయ వంటి క్షేత్రాల దర్శనం ఉంటుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ,తమిళనాడు నుండి 650 మంది యాత్రికులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర రైలు గూడూరు ,నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, మిర్యాలగూడ ,నల్గొండ, హైదరాబాద్ , కాజీపేట నుండి పర్యాటకులు ఎక్కడానికి వీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్యాకేజీలు యాత్రికులకు భారతీయ రైల్వేలు 33 శాతం సబ్సిడీని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఏసీ (లగ్జరీ) రూ 69,500 / , సెకండ్ ఏసి (డీలక్స్) రూ 54,100 /, థర్డ్ ఏసి (కంఫర్ట్) రూ. 45 ,750 / గా ధరలు నిర్ణయించినట్లు వివరించారు. పర్యాటకులు 93550 21516 కు సంప్రదించి బుక్ చేసుకోవచ్చునని అన్నారు. ఆన్లైన్లో డబ్ల్యూ డబ్ల్యూ. టూర్ టైమ్స్ . ఇన్ ను సంప్రదించి బుక్ చేసుకోవచ్చునని పేర్కొన్నారు.

# బిసిలను మోసం చే స్తున్న అగ్ర వర్ణ పార్టీలు


## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేస్తున్నాయి .
## బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్




వనస్థలిపురం,మేజర్ న్యూస్:అగ్ర వర్ణ పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బిసిలను మోసం చేస్తు పబ్బం గడుపుతున్నాయని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రవర్ణాలకు సంబందించిన బిల్లులను వెంటనే అమలు చేస్తాయని ఆరోపించారు. 50 శాతంకు పైగాఉన్న బిసిల బిల్లులపై కాలయాపన చే స్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి 42 శాతం బిసి రిజర్వేషన్లపై స్పష్టత లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిసి పట్ల కపట ప్రేమ చూపిస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిసిలను ఓటు బ్యాంకుగానే వాడుకోవాలని గతంలో బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లను బిఆర్ఎస్ పార్టీ తగ్గించిందని తెలిపారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు పెరిగినపుడు అగ్రవర్ణ పార్టీలన్నీ ఏకపక్ష నిర్ణయంతో మద్దతు ప్రకటించాయన్నారు. ఈ డబ్ల్యుఎస్ రిజర్వేషన్లు అమలు చేసినపుడు రిజర్వేషన్లు50 శాతంకు పైగా పెరిగినపుడు సుప్రింకోర్టు ఎటువంటి అభ్యంతరం తెలుపలేదని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్లు పెంచే అంశం వచ్చినపుడే కోర్టులో అడ్డులు విధిస్తున్నాయన్నారు. 50 శాతం పైగా ఉన్న బిసి జనాభా పైన కూడా సుప్రింకోర్టు, హై కోర్టు దృష్టి పెట్టి బిసి రిజర్వేషన్లకు ఎటువంటి ఆలంకం కలిగించకుండా చూడాలని ఈ సందర్భంగా డా.అజయ్‌కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా చింతలకుంట శ్రీ కనకదుర్గ అమ్మ వారి బోనాల ఉత్సవాలు

## పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కొలిశెట్టి సంజయ్‌కుమార్, కూరెళ్ల వేములయ్యగౌడ్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్:అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, గౌడ సంఘాల జె.ఎ.సి కో చైర్మన్ కూరెళ్ల వేములయ్యగౌడ్ ఆధ్వర్యంలో చింతలకుంట శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మ వారి ఆలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. పసుపు, కుంకుమలు, పూలు పండ్లు, వేపాకుల మాలలతో మట్టి కుండల బోనంతో, కాంతివంతమైన జ్యోతులతో, పోతురాజుల ఆటలతో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా, కనుల పండువగా జరగడం సంతోషదాయకంగా ఉందని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా ఆషాఢ, శ్రావణ మాసాలలో జరిగే బోనాల పండుగ తెలంగాణ సమాజానికి ఎంతో ప్రత్యేకం అన్నారు. గౌడ సంఘాల జెఎసి కో చైర్మన్ కూరెళ్ల వేములయ్యగౌడ్ మాట్లాడుతూ చింతలకుంటలో అమ్మ వారి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని భక్తులు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై మాత అసోసియేట్స్ చైర్మన్ గోల్డ్ మాన్ బక్కి బాబుగౌడ్, వరుణ్ డెవలపర్స్ సి.ఎం.డి డా. రమేష్‌నాయుడు, పి.వి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ దోమల నిర్మూలనపై అవగాహన ర్యాలీ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాన్సూన్ దోమలను ఎదుర్కొని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని జిహెచ్ఎంసి అధికారులు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్లోని ఓల్డ్ కమేల, బషీర్బాగ్ ,అవంతి నగర్ బస్తీలలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశానుసారం స్పెషల్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగ్యూ, మలేరియా, బోదకాలు, టైఫాయిడ్ వంటి అనారోగ్యత కు కారణం దోమలు అని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో నీరు నిల్వ ఉండకు ండా చూసుకోవాలని అధికా రులు ప్రజలకు వివరించారు. దోమల నిర్మూ లన పై అవగాహన పెంచుకొని ఆరోగ్య కరంగా ప్రజలు ఉండాలని కార్పొరేటర్ ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోన ల్ కమిషనర్ రవి కిరణ్, డిసి మారుతి దివా కర్, ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ హేమలత, ఎంటమా లజీ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నెక్సస్ మాల్‌లో టెక్స్టినేషన్ 3.0 సాంకేతిక ఉత్సవంగా ప్రారంభం



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని నెక్సస్ మాల్లో టెక్ ప్రియులకు సాంకేతిక ఉత్సవంగా 'టెక్స్టినేషన్ 3.0' ప్రారంభమై ఆగస్టు 31 వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా ఉన్న నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ఆధ్వర్యంలో పలు ప్రముఖ బ్రాండ్ల తమ అత్యాధునిక గ్యాడ్జెట్లు, గృహోపకరణాలను ప్రదర్శిస్తున్నాయి. వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని "ఇమాజిన్ యాపిల్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, రిలయన్స్ డిజిటల్, శాంసంగ్, బోస్, ఆడియో %డ% బియాండ్" వంటి విశ్వసనీయ సంస్థలు అత్యుత్తమ స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఇంటి వినియోగ పరికరాలతో వినియోగదారుల మన్నన కోసం పోటీ పడుతున్నాయి. వ్యక్తిగతంగా గ్యాడ్జెట్‌ను మార్చుకో వాలన్నా, ఇంటికి అవసరమైన సాంకేతిక పరికరాల కొనుగోలుకైనా ఇది సరైన వేదికగా నిలుస్తోంది. ప్రతి కొనుగోలు పైనా వినియోగదారులకు బహుమతి గెలిచే అవకాశాన్ని కల్పిస్తూ "షాప్ %డ% విన్" పేరిట ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తున్నారు. రోజుకు వేలాదిగా సందర్శకులు రావడంతో మాల్ వాతావరణం సాంకేతిక సందడితో కళకళలాడుతోంది. ఈ టెక్ ఫెస్ట్‌ను మిస్ కాకుండా ప్రతి టెక్ అభిమాని తప్పక సందర్శించాలని నిర్వాహకులు సూచిస్తున్నారు.

# ఘనంగా 'మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవం'

## ఆలయాలు భారతదేశం ఆధ్యాత్మికత సంపద
## : కార్పొరేటర్ సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాలు భారతదేశం సంపద అని, ఆధ్యాత్మికతకు నిలయాలైన ఆలయాల పురోభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారం అందిస్తానని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. మంగళవారం న్యూ మిర్జాలగూడలోని వెంకటాద్రి నగర్ లోని శ్రీ మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్,



ఆలయంలో అమ్మవారిని దర్శించుకు ని ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొని ఆశీస్సులు తీసుకు న్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ దంపతులను పూలమాల, శాలువాల తో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లా డుతూ, వెంకటాద్రినగర్ కాలనీలోని మైసమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవ వేడుకలు ఇంత ఘనంగా జరుపుకోవడం, ఈ కార్యక్రమంలో తాను ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి దయతో ప్రజ లు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఈ కాలనీ మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అక్క దేవరాజన్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చిన్నారుల్లో కలవర పెడుతున్న ఓఏబి మూత్రవ్యవస్థ



మాదాపూర్ మేజర్ న్యూస్ : పిల్లల్లో ఓఏబీ (ఓవర్‌యాక్టివ్ బ్లాడర్) అనే మూత్ర సంబంధిత సమస్య తెలంగాణలో ఆందోళనకరంగా పెరుగుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది తాత్కాలికం కాదని, దీర్ఘకాలిక పరిణామాలను కలిగించే తీవ్రమైన సమస్యగా రూపుదిద్దుకుంటోందని వారు చెబుతున్నారు. ఈ సమస్య వల్ల పిల్లల్లో మానసిక ఒత్తిడి పెరుగుతోందే కాకుండా, వారి విద్యా ప్రగతి, సామాజిక స్వభావంపైనా ప్రతికూల ప్రభావం పడుతోంది. తరచూ మూత్రం పోవాలన్న తపన, నిద్రలో మూత్రస్రావం వంటి సమస్యలతో చిన్నారులు బాధపడుతు న్నారు. ఇది వారు సమాజంతో కలవడాన్ని, పాఠశాల విద్యను తర్జన భర్జనగా మార్చుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రముఖ యూరాలజిస్టు డా. పి.ఎం. సిద్దలింగస్వామి వెల్లడించిన ప్రకారం, "ఇది కేవలం మూత్ర సంబంధిత సమస్య మాత్రమే కాదు. ఇది పిల్లల మానసిక స్థితి, విద్యార్హత, అభివృద్ధిపై ప్రభావం చూపే అంశం. చిన్నప్పటినుంచే దీనిని గుర్తించి సరైన చికిత్స అందించాలి." ఓఏబీ సమస్యను తేలికగా తీసుకోవడం వల్లే, చాలా తల్లిదండ్రులు దానిని సకాలంలో గుర్తించడంలో విఫలమవుతున్నారని నిపుణులు అంటున్నారు. దీనికి తోడు ప్రభుత్వ, ప్రైవేటు వైద్య సేవల్లో బాల యూరాలజీ నిపుణుల కొరత, సమాజంలో ఈ సమస్యపై అవగాహన లోపం%ా% ఇవన్నీ కలిసి ఈ సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేస్తున్నాయి. ఓఏబీ చికిత్స కేవలం మందులతో కాకుండా, దీర్ఘకాలిక ఆరోగ్య సంరక్షణతో జరగాల్సిన అవసరం ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఆరంభ దశలో స్క్రీనింగ్, చవకైన చికిత్సా ఎంపికలు, తగిన మానసిక పరిరక్షణ వంటి అంశాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ప్రైవేట్ రంగ వైద్య సంస్థలు, పాఠశాలలు, తల్లిదండ్రులు ఎ అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నిపుణుల అభిప్రాయం. సమాజం మొత్తం కలిసి స్పందిస్తేనే పిల్లల భవిష్యత్తు రక్షించగలమంటున్నారు.

# తండ్రి ఆశయాలకు శాశ్వత వీరాంజలి ముఖేశ్ గౌడ్ 6వ వర్ధంతి సందర్భంగా విక్రం గౌడ్ సంకల్ప స్మరణ



ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీకి ఆత్మగా నిలిచిన సీనియర్ నాయకుడు కీ.శే. ముఖేశ్ గౌడ్ 6వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆయన కుమారుడు విక్రం గౌడ్ భావోద్వేగాలతో తండ్రి సేవలను స్మరించుకుంటూ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన వ్యక్తిగత ఫోటోలు, స్మృతిచిహ్నాలు, హృదయాన్ని తాకే సందేశంతో "మీరు మమ్మల్ని విడిచి వెళ్లి ఆరు సంవత్సరాలు గడిచినా, ఒక్కరోజు కూడా మీ ఆలోచనలు నా జీవితం నుండి పోకపోవడం లేదుబీ మీరు నాకు గురువు, మార్గదర్శి, జీవిత పాఠాలు నేర్పిన శాశ్వత చైతన్యంగా ఉన్నారుబీ ప్రజాసేవ అంటే ఏమిటో, నాయకత్వం ఎలా వహించాలో నేర్పిన దైవ స్వరూపంగా మీరు నాలో నిండివున్నారుబీ ఈ రోజు మిమ్మల్ని శోకంతో కాదు, సంకల్పంతో స్మరిస్తున్నాను ప్రజలకు నిష్కల్మషంగా సేవ చేయాలని, మీ విలువలను కొనసాగించాలనే పూనకంతో ముందుకు సాగుతున్నానుబీ మీరు నాకు ఇచ్చిన పేరు, మీరు నాకు అందించిన శక్తిని నిత్యం గుర్తుంచుకుంటాను" అంటూ తన గౌరవాన్ని, ప్రేమను, బాధను, బాధ్యతను చక్కగా మిళితం చేసిన సందేశం ద్వారా తండ్రిపట్ల తన భక్తిని తెలియజేశారు, కాగా, ముఖేశ్ గౌడ్ నాలుగు సార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై మహారాజ్‌గంజ్ నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు, అనంతరం గోషామహల్ నియోజకవర్గం నుంచి మరో రెండు పర్యాయాలు విజయం సాధించి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేబినెట్‌లో బీసీ సంక్షేమ శాఖ (2007) మరియు మార్కెటింగ్ వేర్‌హౌసింగ్ శాఖ (2009) లాంటి కీలక మంత్రిత్వ శాఖలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా పేరుపొందగా, వై.ఎస్. రాజశేఖర రెడ్డి, కొణిజేటి రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాల్లో ఆయన సేవల పట్ల ఉన్న నమ్మకం ఎంతో గొప్పదిగా రికార్డు కాగా, హైదరాబాద్ పాతబస్తీలో ఆయనకున్న లోతైన ప్రజాధారం, బహుళ వర్గాలకు అందించిన సేవలు, సమస్యలపై నిష్పక్షపాతంగా పోరాడిన నాయకత్వం ఇప్పటికీ ప్రజల హృదయాల్లో ప్రతిధ్వనిస్తున్నదని ఆ ప్రాంత నాయకులు, కార్యకర్తలు చెబుతుండగా, 2019 జూలైలో ఆయన అనారోగ్యంతో మృతి చెందినప్పటికీ ఆయన ఆశయాలను, సేవా తత్వాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్న కుమారుడు విక్రం గౌడ్ తన తండ్రి పట్ల ఉన్న ప్రేమను వ్యక్తీకరించడమే కాక, గతంలో కాంగ్రెస్ పార్టీ నేతగా ఉన్న ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన ముఖేశ్ గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న హామీ ఇప్పటికీ అమలు కాకపోవడంపై తన మనోవ్యథను వెలిబుచ్చుతూ, "ముఖేశ్ గౌడ్ సేవలు ఒక్క కుటుంబానికి మాత్రమే కాదు తెలంగాణా ప్రజలకు స్ఫూర్తిగా ఉండే సమృద్ధి చిహ్నం ఆయన్ను గుర్తించడంలో ప్రభుత్వం జాప్యం చేయడం బాధాకరం" అంటూ వ్యాఖ్యానించగా, అధికారికంగా ఎలాంటి వర్ధంతి కార్యక్రమాలు జరగకపోయినా విక్రం గౌడ్ షేర్ చేసిన సందేశానికి సామాజిక మాధ్యమాల్లో విశేష స్పందన లభించి, కాంగ్రెస్ శ్రేణులు, మద్దతుదారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ, "ముఖేశ్ గౌడ్ సేవలు మరువలేనివి... అలాంటి నేతలకు స్థానం కల్పించడంలో ఆలస్యం తగదు" అనే ధ్వనిని ప్రబలంగా వ్యక్తం చేస్తుండగా, ఈ సందేశం ద్వారా తండ్రి వారసత్వాన్ని కొనసాగించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న విక్రం గౌడ్ పాత్రపై కూడా రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ చైర్మన్‌గా విజయ్ కిరణ్ అగస్త్య



CMA K.V.N. Lavanya
Treasurer, SIRC of The Institute of Cost Accountants of India

CMA Munisekhar Darapaneni
Vice-Chairman, SIRC of The Institute of Cost Accountants of India

CMA Rajesh Sai Iyer
Secretary, SIRC of The Institute of Cost Accountants of India

CMA Vijay Kiran Agastya
Chairman, SIRC of The Institute of Cost Accountants of India

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాకు చెందిన సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ చైర్మన్‌గా సీఎంఏ విజయ్ కిరణ్ అగస్త్య ఎన్నికయ్యారు. ఈయన 2025 – 26 ఏడాదికి చైర్మన్‌గా విధులు నిర్వహించనున్నారు. డెలాయిట్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా పని చేసిన ఆయన నాలుగేళ్ల క్రితం ఎంట్రపెన్యూర్‌షిప్ రంగంలో ప్రవేశించారు. ప్రస్తుతం కెరీర్ గైడెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ పై దృష్టి పెట్టారు. ఎడ్టెక్ స్టార్టప్ 'మెంటార్‌మీ'కు సహ–సంస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. నూతన కార్యవర్గ సభ్యులుగా హైదరాబాద్‌కు చెందిన ప్రాక్టీసింగ్ కాస్ట్ అకౌంటెంట్ సీఎంఏ మునిశేఖర్ దారపనేని వైస్ చైర్మన్‌గా, చెన్నైకి చెందిన ప్రాక్టీషనర్ సీఎంఏ రాజేష్ సాయి అయ్యర్ కార్యదర్శిగా, హైదరాబాద్‌కు చెందిన ప్రాక్టీషనర్ సీఎంఏ కేవీఎన్ లావణ్య కోశాధికారిగా ఎన్నికయ్యారు. సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్‌లో మొదటిసారిగా ఒక తెలుగు మహిళకు ఈ బాధ్యతలు వచ్చాయి. నలుగుగురు కార్యవర్గ సభ్యులలో ముగ్గురు హైదరాబాద్‌కు చెందిన వారు కావడం తెలంగాణకు గర్వకారణమైన అంశంగా చెప్పవచ్చు. ఇండస్ట్రీ, ప్రాక్టీస్ రంగాల్లో ఎంతో అనుభవం ఉన్న ఈ నూతన బృందం దక్షిణాదిలో సభ్యులు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉంటారనడంలో ఎటువంటి సందేహం లేదు.

## విద్యుత్ షాక్ కు గురైన బాధితుడికి 'పిట్టల నాగరాజు' ఆర్థిక సహాయం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యుత్ షాక్ కు గురైన బాధితుడికి వైద్య చికిత్స నిమి త్తం కాంగ్రెస్ నేత 'పిట్టల నాగరాజు' ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. వినాయక నగర్ కు చెందిన సీనియర్ కాంగ్రె స్ కార్యకర్త జయంతి కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై గాయ లపాలైనాడు. సమాచారం అందుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల తో స్థానిక కాంగ్రెస్ నేత 'పిట్టల నాగరాజు' మంగళవారం బాధి తుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. బాధితుడికి అందుతున్న చికిత్స వివరాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ లతో పాటు తామంతా అండగా ఉంటామని బాధితుడికి ధైర్యం చెప్పారు. అతని వైద్య ఖర్చుల నిమిత్తం తన వంతుగా రూ 15000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ కష్టాలలో ఉన్న ప్రతి పేద వారికి, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు మైనం పల్లి హన్మంతన్న, రోహిత్ బాబులు అండగా ఉంటారన్నారు. సమాచా రం అందుకున్న వెంటనే వారు తనను బాధి తుడి వద్దకు పంపారని చెప్పారు. వారి ఆదే శాల మేరకు బాధితుడికి తన వంతు సహా యం చేశానని తెలిపారు. మానవ సేవే మాధ వ సేవ అంటూ ముందుకు వెళు తున్న మైనంపల్లి హన్మంతరావు సేవా స్ఫూర్తితో తను చేసే ప్రతి సేవ ఆ వెంకటేశ్వర స్వామి యే చేయిస్తున్నాడని పిట్టల నాగరాజు చెప్పా రు. ఆయన దయతో రానున్న రోజుల్లో మరింత సేవ చేసే భాగ్యం తనకు ప్రజలు కల్పిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నాగుల పంచమి పూజలో కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ రోజు నాగుల పంచమి సందర్భంగా జంట నాగులకు ఓయూ క్యాంపస్‌లో మరియు ఎల్ఎన్ నగర్‌లో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కంది శైలజ, ఈ పూజ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, శ్రీధర్, సంతోష్ పాల్గొన్నారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర నామావళి - ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కే హెచ్ ఎస్ జగదాంబ రచించిన శ్రీ కాశీ విశ్వేశ్వర నామావళి ఆవిష్కరణ సభ శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రాంనగర్ లో నిర్వహించారు.పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ సమావేశ మందిరం లో ఈ వేడుక జరిగింది. డా.అనంతలక్ష్మి డా. బండారు సుజాతా రాజ శేఖర్ డా. పేకేటి గీతాశివరాం సూరి సీతారాం అతిథులుగా హాజరయ్యారు.మానస సంస్థ నిర్వాహకులు బండారుపల్లి రామ చంద్ర రావు డా. లలిత వాణి కే.శ్యామల రావు కీర్తి పురస్కార గ్రహీత కవి రఘుశ్రీ కార్య క్రమాన్ని సమన్వయము చేశారు.

## నాగుల చవితి సందర్భంగా నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సామల హేమ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: నాగుల చవితి సందర్భంగా సికింద్రాబాద్‌లోని క్లాక్ టవర్ వద్ద ఉన్న శ్రీ మానస దేవి (నాగ దేవత) ఆలయంలో కార్పొరేటర్ సామల హేమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పవిత్ర పర్వదినం అందరికి శాంతి, సమృద్ధి, ఆరోగ్యాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## నాగుల పంచమి పూజ కార్యక్రమంలో బీజేపీ సాంరగపాణి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నాగుల పంచమి సందర్భంగా దూద్ బావిలోని నాగ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ కమిటీ నాయకులు పొట్టి కుమార్, ఆనంద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, దేవుడు కుమార్, ఈ.ఎల్. ప్రతాప్ కుమార్, కుమార్ మాదిగ, నరసింహ, సింగారపు నరేష్, ఫాదర్ సతీష్ తదితరులు.

# ఇండో నేషనల్ లిమిటెడ్ స్థాపకుడు పి.ఒబుల్ రెడ్డికి స్మారక తపాలా స్టాంపుతో ఘనమైన సత్కారం




కొండాపూర్ మేజర్ న్యూస్ : ఇండో నేషనల్ లిమిటెడ్ స్థాపకుడు, దూరదృష్టితో ఆలోచనలు చేసిన కీ.శే. పి. ఒబుల్ రెడ్డికి ఆయన 100వ జయంతి సందర్భంగా భారత తపాలా శాఖ స్మారక తపాలా స్టాంపును విడుదల చేయడం జరిగింది. ఒక పురోగామి పారిశ్రామికవేత్తగా, వితరణశీలిగా మన్ననలను అందుకున్న శ్రీ రెడ్డి, 1972లో జపాన్‌కు చెందిన మత్సుషిత కంపెనీతో భాగస్వామ్యం ద్వారా ఇండో నేషనల్ లిమిటెడ్‌కు నాంది పలికారు. దాంతో భారతదేశంలో ఇంటింటికీ నిప్పో బ్యాటరీలు చేరుకున్నాయి.పారిశ్రామిక రంగానికి మాత్రమే కాకుండా, సమాజ సేవలోనూ, సాంప్రదాయ కళల ప్రోత్సాహంలోనూ ఆయన సేవలు అమోఘం. ఈ స్మారక స్టాంపు ఆవిష్కరణ కంపెనీ ప్రస్థానంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుంది. ఇది ఆవిష్కరణ, అనురాగం, మరియు సాంస్కృతిక గౌరవం పట్ల ఆయనకు కలిగిన నిబద్ధతకు అద్దం పడుతుంది.

## ఘనంగా టిడిపి సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: టిడిపి సికింద్రాబాద్ నియోజ కవర్గం ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను తన నివాసంలో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. పలువురు టిడిపి నాయకులు వల్లారపు శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్





హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్ నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నట్లు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఎల్ పి టి పక్కన ఉన్న హైవే రేంజ్ అపార్ట్మెంట్స్ నివాసులు సింధు ఇంట్లో వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు మార్నింగ్ వర్క్ చేస్తూ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి చర్చ చేసి సమస్యలపై అరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ షా హౌస్ హోటల్ ద్వారా రోడ్ ఆక్రమణ, ట్రాఫిక్ ఇబ్బందులు, అసాంఘిక కార్యకలాపాలు తదితర వంటివి పరిసర కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు పట్టించుకోలేదని నిరసన తెలిపి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఆర్టీసీ బస్టాప్ ఉండడం వలన ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో హై రేంజ్ అపార్ట్మెంట్స్ కు వెళ్లే రహదారిలో మూత్ర విసర్జనలు, అక్రమంగా పార్కింగ్ ఎక్కడపడితే అక్కడే చేస్తున్నారని తద్వారా పరిసర కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పర్యటనలో భాగంగా ఉపయోగము లేని సైకిల్ ట్రాక్ అడ్డం ఉండడం వలన కాలనీలకు వెళ్లే రహదారులన్నింటికీ అంతరాయం కలుగుతుందని చెప్పడం జరిగిందని కోఆర్డినేషన్ మీటింగ్ ద్వారా సమస్యను పరిష్కరిస్తామని అన్నారని ఇప్పటివరకు ఈ యొక్క సమస్యను పరిష్కరించలేదని వెంటనే ఆర్టీసీ, ట్రాఫిక్, జిహెచ్ఎంసి అధికారులు సమన్వయంతో ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని లేదంటే పది రోజుల్లో చుట్టుపక్కల కాలనీల సంక్షేమ నాయకులతో కార్యాచరణ చేపట్టి ధర్నా చేపడతామన్నారు. సింధూర్ ఎన్ క్లేవ్ హై రేంజ్ అపార్ట్మెంట్స్ కు వెళ్లే రహదారి వెంట చెత్త చెదారం, మట్టి, దుర్వాసనతో ఉందని సంబంధిత శానిటేషన్ డి ఈ అధికారితో ఈ సమస్యను వివరించగా, రెండు రోజుల్లో ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ పెట్టించి పరిశుభ్రంగా చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ డి ఈ నీలిమ, సింధూర్ ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరామ్, కార్యదర్శి సారధి, పరమేశ్వర్, ఉమామహేశ్వర్ రెడ్డి, కె ఎం రెడ్డి, సతీష్ బిజెపి నాయకులు హరీష్ రెడ్డి మొరిశెట్టి సంతోష్, శ్రీధర్ గౌడ్, కేసని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుకూల గణేష్ చతుర్థి వేడుకలకు టీజీపీసీబీ విజ్ఞప్తి



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆగస్టు 27 నుంచి జరగనున్న గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా భక్తితో పాటు బాధ్యతతో పండుగను జరుపుకోవాలని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ప్రజలకు విజ్ఞప్తి చేసింది.టీజీపీసీబీ సభ్య కార్యదర్శి జీ.రవి మాట్లాడుతూ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పర్యావరణ హితమైన విగ్రహ నిమజ్జనం కోసం టీజీపీసీబీ కీలక సూచనలు చేసిందన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి జీవ విచ్ఛిన్నం కాని పదార్థాలకు బదులుగా సహజ బంకమట్టి విగ్రహాలను వాడాలని,విగ్రహాల అలంకరణకు చందనం,పసుపు, గెరువా వంటి సేంద్రీయ రంగులను మాత్రమే ఉపయోగించాలని కోరారు.నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి,స్థానిక అధికారులు విగ్రహ నిమజ్జనం కోసం తాత్కాలిక కృత్రిమ చెరువులు,ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు.వాటిలో ఉండే మురుగునీటిని పటిక లేదా సున్నంతో శుద్ధి చేయాలని సూచించారు.నిమజ్జనం తర్వాత ఉత్పన్నమయ్యే ఘన వ్యర్థాలను 2016 ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం సేకరించి పారవేయాలన్నారు.పౌరులు, విగ్రహ తయారీదారులు,పూజా పందిళ్ళు,విక్రేతలు ఈ మార్గదర్శకాలను పాటించి ,పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.ఈ చొరవకు మద్దతుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని, నదులు,నీటి వనరులను రక్షించడం,నీటి నాణ్యతను మెరుగుపరచడం ఈ చర్యల ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల సమన్వయంతో ఈ మార్గదర్శకాల అమలును టీజీపీసీబీ,సీపీసీబీ పర్యవేక్షిస్తాయని తెలిపారు.

# మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

**కాలనీల ప్రజలతో కలిసి రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్**

**మారుతీ నగర్‌లో అట్టహాసంగా రోడ్డు పనులు ప్రారంభం**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ సమగ్రాభివృద్ధే తన ఏకైక ధ్యేయమని కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం మౌలాలి డివి జన్ పరిధిలోని మారుతీనగర్ మెయిన్ రోడ్డు పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మౌలాలి డివిజన్ లోని అన్ని కాలనీలు, మురికి వాడలో సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తున్నానని తెలిపారు.నిరంతరం అన్ని కాలనీలలో తాను పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని సంబంధిత అధికారులు దృష్టికి తీసు కుని వెళ్లి నిధులు తీసుకుని వస్తున్నానని ఆమె చెప్పారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జీహెచ్ఎంసీ మేయర్ , అధికారుల సహకారంతో తాను నిధులు తీసుకుని వస్తుంటే ముందుగానే సమాచారం తెలుసుకున్న ఇతర పార్టీల నాయకులు వచ్చి కొబ్బరికాయలు కొట్టి హడావుడి చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఐదేళ్ల అధికారంలో ఉండి మౌలాలి డివిజన్ అభివృద్ధి చేయలేని నాయకులు, తాను తీసు కుని వచ్చిన నిధులతో చేపడుతున్న అభివృ ద్ధి పనులకు శంకుస్థాపన చేయడం చూసి మౌలాలి డివిజన్ ప్రజలు వారిని ఏవగించు కుంటున్నారని, ఇకనైనా మీరు మీ పద్ధతిని మార్చుకోవాలని కార్పొరేటర్ సూచించారు. లేదంటే ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన రీతిలో మీకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈరోజు చేపట్టిన రోడ్డు నిర్మాణంతో మౌలాలి పరిధిలోని ప్రగతి నగర్, మారుతీ నగర్, న్యూ మారుతీనగర్, క్రియేటివ్ నగర్, నెహ్రూనగర్ ,శ్రామిక నగర్, గణేష్ నగర్, భరత్ నగర్,ఓల్డ్ సఫిల్ గుడాడా, సుభాష్ నగర్ వాసులందరికి రోడ్డు సమస్య తీరిపోతుందని ఆయా కాలనీ ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ మారుతీనగర్ ప్రెసిడెంట్ కుమార్, న్యూ మారుతీనగర్ ప్రెసిడెంట్ దర్శిరెడ్డి, నెహ్రూ నగర్ ప్రెసిడెంట్ మల్లికార్జున, సెక్రటరీ సుధా కర్, మారుతి నగర్ శ్రీనివాస్, క్రియేటివ్ నగర్ గౌరవ ప్రెసిడెంట్ లోకనాథం, ఓల్డ్ సఫిల్ గూ డ శంకర్, బీజేపీ మౌలాలి డివిజన్ ప్రెసిడెం ట్ శివ గౌడ్, మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు ,రామకృష్ణ, వెంకటేష్, కిరణ్, మహేష్, శ్రీనివాస్ యాదవ్ ,రమణ, రేఖ , జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: రోడ్డు సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటా నని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హామీనిచ్చారు. మౌలాలి డివిజన్ పరిధి లోని రాక్ హిల్ కాలనీ, సుధానగర్ లలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ఉద్య మకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత తోట నాగేష్ ఆధ్వర్యంలో ఆ కాలనీ వాసులు మహలక్ష్మి తదితరులు మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, త్వరలో ఈ సమస్య పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. కాలనీలో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు వెంటనే తనకు పంపాలని అక్కడే ఉన్న మౌలాలి ఏఈ మధురిమను, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆదేశించారు.

**నాగదేవతను ఆరాధించే సంప్రదాయం ప్రాచీనకాలం నుంచి వస్తోంది**

**ఎమ్మెల్యే వివేకానంద**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : నాగదేవతను ఆరాధించే సంప్రదాయం ప్రాచీనకాలం నుంచి వస్తోందని నాగదేవతను పూజించడం వలన నాగదోషాలు తొలగిపోతాయనీ ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. మంగళవారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ నాగ దేవత ఆలయంలో ఘనంగా నాగదేవత కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ అత్యంత శుభదినమైన నాగుల పంచమి పర్వదినాన నిర్వహిస్తున్న ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, ఖాదర్, ఓంకార్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, బంటి (సాయి కిరణ్), రమ్మీ, అల్లావుద్దీన్, మహిళా అధ్యక్షురాలు తారక రాణి, భారతి, ఈశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ చారి, ఉదయ్ గంజి, సురేష్.ఎ, వరలక్ష్మి, శ్రీకాంత్, వినోద్, జయంత్, శ్రీకాంత్.కె, నాగరాజు, బస్తీ వాసులు కొండ శ్రీకాంత్, యశ్వంత్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# మగ పిల్లలు హైపోస్పేడియాస్‌తో జాగ్రత్త

## ఏఐఎన్‌యూ పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ అశ్విన్ శేఖర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పిల్లలు పుట్టినప్పుడు మగ పిల్లలకు మూత్రనాళం సాధారణంగా అయితే పురుషాంగం చివర తెరుచుకుంటుంది.దాన్నే మూత్రద్వారం అంటారు. కానీ, కొంతమందిలో మాత్రం చివర కాకుండా.. కిందివైపు తెరుచుకుంటుంది.సుమారు 150-300 మంది మగపిల్లల్లో ఒకరికి ఇలా జరిగే అవకాశం ఉంటుంది. దీన్నే హైపోస్పేడియాస్ అంటారు. మరికొందరు పిల్లలకు పురుషాంగం కిందకు వంగి ఉంటుంది. దాన్ని కార్డీ అంటారు.ఈ తరహా సమస్యలు పిల్లలకు ఉంటే వెంటనే తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. తగిన వైద్యులకు చూపించి, చిన్నవయసులోనే ఆ లోపాలను సరిచేయించా లని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పీడియాట్రిక్,ట్రాన్సిషనల్ యూరాలజిస్ట్ డాక్టర్ పి. అశ్విన్ శేఖర్ చెబుతున్నారు. ఈ సమస్య ప్రధానంగా జన్యుపరమై కారణాల వల్ల వస్తుంది. చిన్న సమస్యే అయితే చిన్నపాటి శస్త్రచికిత్స సరిపోతుంది. అదే సమస్య ఎక్కువగా ఉంటే సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేయాల్సి వస్తుంది. మగ పిల్లలు పుట్టినప్పుడు వైద్యులు వాళ్లను సమగ్రం గా పరిశీలిస్తే ఈ విషయం అప్పుడే తెలిసిపోతుంది.ఇలా పుట్టిన పిల్లలకు కొంతమంది సున్తీ చేయిస్తారు.దానివల్ల తర్వాత శస్త్రచికిత్స చేయడం కష్టమవుతుంది. ఇలాంటి పిల్లల్లో వృషణాలు కిందకు వచ్చాయో లేదో పరిశీలించాలి. అవి రాకపోతే అప్పుడు కారియోటైపింగ్ పరీక్ష చేయిస్తే అసలు ఏ క్రోమోజోమ్‌లు ఎన్నెన్ని ఉన్నాయో తెలుస్తుంది. దాన్నిబట్టి శిశువు మగా..ఆడా అనేది నిర్ధారించు కోవచ్చు. ఇలాంటి పిల్లలకు తల్లిదండ్రుల మద్దతు చాలా అవసరం అవుతుంది .వాళ్లకు ఉండే ఆందోళనల గురించి వైద్యులతోనే చర్చించాలి. పుట్టిన మగ పిల్లవాడికి హైపోస్పేడియాస్ ఉన్నట్లు అనుమానం వస్తే.. వెంటనే పీడియాట్రిక్ యూరాలజిస్టుకు గానీ, పీడియాట్రీషియన్‌కు గానీ వెంటనే చూపించాలి. పిల్లలకు మూత్రవిసర్జన సరిగా జరగడానికి, పెద్దయిన తర్వాత లైంగిక చర్యలు ఉండడానికి వీలుగా శస్త్రచికిత్స చేయాలి. అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ యూరాలజిస్టు వద్ద ఇది చేయించాలి. ఎందుకంటే, మొదటిసారి శస్త్రచికిత్స సరిగా చేయకపోతే పిల్లల జీవిత నాణ్యత మీద దీర్ఘకాలం పాటు దుష్ప్రభావాలు పడతాయి. ఇలా పలుమార్లు విఫలమైన కేసులు కూడా మా వద్దకు వస్తుంటాయి. హైపోస్పేడియాస్ ఉన్న మగ పిల్లలకు 6-12 నెలల వయసు మధ్య శస్త్రచికిత్స చేయించాలి.అయితే అది పురుషాంగం పరిమాణం మీద ఆధారపడుతుంది. కొన్నిసార్లు అది బాగా పెరిగేందుకువీలుగా శస్త్రచికిత్సను ఆలస్యం చేయాల్సి ఉంటుంది. కాస్త పెద్దవయసు పిల్లలకు దాని సైజు పెంచేందుకు టెస్టోస్టిరాన్ సప్లిమెంట్లు ఇవ్వాలి. కానీ మన దేశంలో ఈ సమస్యను చాలామంది గుర్తించరు. తల్లిదండ్రులు కూడా పిల్లలు పుట్టినప్పుడు ఈ విషయం వారికి తెలియట్లేదు. ఈ శస్త్రచికిత్సలో మూత్రనాళం ఎక్కడ తెరుచుకోవాలో అక్కడ అది తెరుచుకునేలా సరిచేస్తాం. అలాగే పురుషాంగం వంపు ఉంటే దాన్ని కూడా తిన్నగా చేస్తాం. సమస్య తీవ్రతను బట్టి ఒకేసారి చేయాలా, కొన్ని దశలుగా చేయాలా అనేది ఆధారపడుతుంది. శస్త్రచికిత్స చేసిన తర్వాత వెంటనే డ్రసింగ్ జాగ్రత్తగా చేసుకోవాలి, క్యాథెటర్ కూడా పెట్టాలి. డ్రసింగ్ తడిసినా, క్యాథెటర్ బ్లాక్ అయినా వెంటనే వైద్యుల దృష్టికి తీసుకెళ్లడం ముఖ్యం. హైపోస్పేడి యాస్ ఉన్న పిల్లలకు శస్త్రచికిత్స చేసిన తర్వాత వాళ్లు పెద్దయ్యేవరకు ఫాలో అప్ అవసరం. మధ్య లో సమస్యలు రాకుండా ఇలా చూసుకోవాలి. మూత్రం పోయడానికి ఇబ్బంది పడడం, బాగా సన్నగా రావడం, మూత్రం ఒక పక్కకి వెళ్లిపోతుండడం, పురుషాంగం పదే పదే వంగిపోతుండడం లాంటి సమస్యలు వస్తే శస్త్రచికిత్స చేయించాలి. హైపోస్పేడియాస్ ఉన్న పిల్లలకు లైంగికపరమైన, సంతానసాఫల్యం విషయంలో సమస్యలు ఉండొచ్చు. కొందరికి పురుషాంగం చిన్నగా ఉండడం లాంటి సమస్యలు ఉంటాయి. వీళ్లకు పలుమార్లు శస్త్రచికిత్సలు అవసరం అవుతాయి. అలాంటప్పుడు వారు ట్రాన్సిషనల్ యూరాలజిస్టు వద్దకు వెళ్లాలి. ఇది యూరాలజీలో కొత్తగా వస్తున్న విభాగం. పాశ్చాత్య దేశాల్లో బాగా ప్రాచుర్యం పొందింది. ఏఐఎన్‌యూలో దేశంలోనే ట్రాన్సిషనల్ కేర్ విభాగాన్ని అత్యంత బలోపేతం చేస్తున్నాం. ఒకరకంగా దేశంలో ఇక్కడే ఈ విభాగం ఉంది. సంక్లిష్టమైన సమస్యలు ఉన్న పిల్లలు ఎప్పుడైనా ఇక్కడకు రావచ్చు.పాశ్చాత్య దేశాలతో సమానం గా ఇక్కడ వారికి చికిత్సలు అందుతాయి.

### ఇంజినీరింగ్ ఫీజుల పెంపు అప్రస్తుతం: ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రూ.70,000కి పెంచాలని విద్యార్థుల డిమాండ్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఇంజినీరింగ్ ఫీజులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచకూడదని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని రూ.35,000 నుండి రూ.70,000కి పెంచాలని విద్యార్థులు స్పష్టంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు. విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్, దుర్గ ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే, కొన్ని ప్రైవేట్ కళాశాలలు నకిలీ శాలరీ నివేదికలు చూపించి ఫీజుల పెంపునకు టీఏఎఫ్ఆర్‌సీకి ప్రతిపాదనలు ఇస్తుండడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొన్నారు. ఇలాంటి కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నివేదికలను పునఃసమీక్షించి, ఫీజుల నిర్ణయం పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజులు పెరిగితే పేద విద్యార్థులకు ఉన్నత విద్య




దూరమవుతుందని, ఇది విద్యా హక్కును విస్మరించడమే అవుతుందని నినదించారు.ఈ విషయంపై స్పందించిన బాలకిష్టా రెడ్డి గారు, ప్రస్తుతం ఫీజుల పునర్నిర్ణయ ప్రక్రియ కొనసాగుతోందని, విద్యార్థుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, ఎలాంటి అన్యాయ ఫీజుల పెంపును అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ధనుంజయ్, తనుజ్, ఆనంద్ నితిన్, చందు, అశ్విన్, దీపక్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్ఐసీ దక్షిణ మధ్యమండల క్రీడా పోటీలు



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ఎల్ఐసీ దక్షిణ మధ్యమండల జథ్లెటిక్ మరియు వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలు (ట్రయల్స్) 2025, 26 సీజన్‌కు సంబంధించి జూలై 28, 29 తేదీల్లో ఘనంగా నిర్వహించారు హైదరాబాద్ నగరంలోని సికింద్రాబాద్ రైల్వే రిక్రియేషన్ క్లబ్ మైదానం మరియు ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్ వేదికలుగా ఈ పోటీలు జరిగాయి. ఈ ఎంపికల ద్వారా జాతీయ స్థాయి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆటగాళ్లను గుర్తించడానికి ఒక వేదికగా నిలిచాయి. జూలై 29న జరిగిన ముగింపు కార్యక్రమంలో విశేషంగా ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు గుర్తింపు బహుమతులు అందజేయడం జరిగింది. కార్పొరేట్ మార్గదర్శకాలను అనుసరించి ఈ వేడుకను సుసంప న్నంగా నిర్వహించారు. ఫలితాల కార్డులు, స్కోరు టేబుల్స్ సంబంధిత జోనల్ అధికారులకు, బృందాలకు అందజేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు ఈ ఏడాది చివరిలో జరగనున్న అఖిల భారత స్థాయి ఎల్ఐసీ జాతీయ క్రీడా పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ హెచ్ఆర్డీ విభాగం రీజినల్ మేనేజర్, స్పోర్ట్స్ ప్రొమోషన్ బోర్డు సభ్యులు తదితర ప్రముఖులు పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సాహం అందించారు. విశ్లేషణాత్మకంగా చూస్తే, క్రీడల ప్రోత్సాహానికి ఎల్ఐసీ తీసుకుంటున్న చర్యలు దేశవ్యాప్తంగా యువతను ఆకర్షిస్తున్నాయి. శారీరక దృఢత్వానికి తోడు క్రమశిక్షణను పెంపొందించే ఈ తరహా కార్యక్రమాలు ఉద్యోగ స్థాయిలో కూడా సరైన ప్రతిభావంతులను ఎంచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

● అధికారులతో ఎమ్మెల్యే మాధవరం సమావేశం
● సఫ్దార్‌నగర్ ఈ బ్లాక్‌లో డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలి ● కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ సబిహాబేగం కోరారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంజనీరింగ్, శానిటేషన్, వాటర్‌వర్క్స్, విద్యుత్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్ ఇతర కార్పొరేటర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను అంచానా వేసి మల్లీ టెండర్లు పిలిచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ సబిహాబేగం మాట్లాడుతూ చాలా బస్తీల్లో నూతనంగా సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. సఫ్దార్‌నగర్ ఈ బ్లాక్‌లో ప్రజలు డ్రైనేజీ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే తాగునీరు లేక బాటిల్లను కొనుక్కుని తాగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రోడ్లు లేక చాలా అవస్తులు పడుతున్నారని సఫ్దార్ నగర్‌లో యుద్ధప్రాతికపతిన ముంగుగా తాగునీటి సమస్యను పరిష్కరించి అనంతరం డ్రైనేజీ పనులు ప్రారంభించాలని కోరారు. వీటికి సంబంధించిన వినతి పత్రాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సంప్రదాయబద్ధంగా నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు

**వైభవంగా ఘట్టం , ఫలహారం బండ్ల ఊరేగింపు**

**ప్రత్యేక పూజకు హాజరైన కాంగ్రెస్ నాయకులు**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి,సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనం బోనాల ఉత్సవాలు అని కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అన్నారు. బోనాల ఉత్సవాలలో భాగంగా ఆయన మౌలాలి హనుమాన్ నగర్ లోని నల్లపోచమ్మ దేవాలయా సందర్శించి, అమ్మ వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు హాజరైన మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలువురు కాంగ్రెస్ నాయకులను, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వ ర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల ఉత్స వాలు ప్రతి యేటా హనుమాన్ నగర్ లో వైభవంగా నిర్వహిస్తుటారని తెలిపారు. అందరూ కలిసి మెలిసి పండుగలను జరుపుకుంటేనే ఆనందం, పండుగలకు సార్ధకత ఏర్పడుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సుల తో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఘట్టం , ఫలహారం బండ్ల ఊరేగింపులో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీకె శ్రీని వాస్, పిట్టల నాగరాజు, వెంకటేష్, సత్యనా రాయణ, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.

# అంకితభావంతో చేసిన ఉద్యోగాల్లో సంతృప్తి ఉంటుంది

- ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు
- నీతి నిజాయితీ నిబద్ధతచే విధులు నిర్వహించినప్పుడే ప్రభుత్వానికి రవాణాశాఖ కు మంచి పేరు వస్తుందన్న
- మేడ్చల్ జిల్లా రవాణా శాఖ అధికారి రఘునందన్ గౌడ్









హైదరాబాద్ మెజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): యూనిఫారం సర్వీసులో ఉన్నవారు ప్రజలకు సన్నిహితంగా వుండి సేవలు అందిస్తారని, వీరిలో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, డాక్టర్లు, లాయర్లు, మిలిటరీ తదితర జాబితాలో మోటార్ వెహికల్ ఇన్సపెక్టర్స్ కూడా వస్తారని, కష్టపడి చదువుకుని ఇటీవలే ఈ పోస్టులకు ఎంపికైన మీరు అదృష్టవంతులంటూ, మరో మూడు దశాబ్దాలకు పైగా సర్వీసులో వుండే మీరు ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించాలని అన్నారు డాక్టర్ జి. రామేశ్వర్ రావు.రాష్ట్ర రవాణాశాఖలో నూతనంగా ఎంపికైన 102 మంది అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్సపెక్టర్స్ కు గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లో 16 రోజుల శిక్షణ ముగింపు సమావేశం మంగళవారం 27 జూలై, 2025 న జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర రావు మాట్లాడుతూ, 16 రోజుల శిక్షణలో అభ్యర్థుల్లో సేవాభావం, విధి నిర్వహణలో అంకితభావం గమనించామన్నారు. ఉద్యోగ విరమణ వరకు ఇదే విధమైన సేవాతత్పరత భావం కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి అన్నారు. 16 రోజుల ఈ శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఆటోమొబైల్ ఇంజనీరింగ్ లో వస్తున్న ఆధునిక సాంకేతిక విధానాలు, ట్రాఫిక్ మేనేజిమెంట్ లో ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్సు, అడ్వాన్సుడ్ డ్రోన్ టెక్నాలజీ, ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టమ్, బ్రేకింగ్ సిస్టం, రోడ్ ప్రమాదాల నిర్వహణ,. రోడ్ సేఫ్టీ తదితర సంబంధిత విషయాలపై సీనియర్ ఫ్యాకల్టీల ద్వారా శిక్షణ ఇచ్చామని, వీరిలో మహేంద్ర యూనివర్సిటీ ,మణిపాల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, ఉస్మానియా యూనివర్సిటీ, చెన్నయ్ కి చెందిన గ్లోబల్ ఆటోమోటివ్ రీసర్చ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ తదితర విద్యా సంస్థల నుండి ప్రొఫెసర్స్ పాల్గొన్నారన్నారు. శిక్షణలో భాగంగా జహీరాబాద్ లోని మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీ ప్లాంట్ విజిట్ చేయడం వలన ఆటోమొబైల్ రంగంలో వస్తున్న ఆధునిక విధానాలను తెలుసుకొనే అవకాశంతో పాటుగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కూడా చూపించడం వలన ట్రాఫిక్ మేనేజిమెంట్ విధానాలపై అభ్యర్థుల్లో అవగాహన వచ్చిందన్నారు డాక్టర్ రామేశ్వర్ రావు కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న మేడ్చల్ రంగారెడ్డి జిల్లా రవాణా అధికారి రఘునందన్ గౌడ్ మాట్లాడుతూ... విధుల్లో నూతనంగా చేరిన యువకులైన మీరు నిబద్ధత, నిజాయితీతో కూడిన విధులను నిర్వహించి ప్రభుత్వానికి, రవాణా శాఖకు మంచి పేరు తేవాలన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సమర్థతతో నిర్వహించిన సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం హెడ్ డాక్టర్ ఆర్. వెంకట రెడ్డి మాట్లాడుతూ... 16 రోజుల శిక్షణలో సిలబస్ ప్రకారంగా వివిధ విషయాలపై నిపుణుల ద్వారా శిక్షణ ఇవ్వడమే కాకుండా బాడీ ఫిట్ నెస్ కొరకు ప్రతిరోజు యోగ, వ్యాయామ%శీ%తో పాటుగా రన్నింగ్ చేయించామన్నారు. కార్యక్రమం చివరలో అభ్యర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. సమావేశంలో కాలేజ్ చీఫ్ ఎస్.లక్ష్మి కాంత రావు, డిప్యూటీ ఛీఫ్ డాక్టర్ పి రాజారావు, రవాణా అధికారి చంద్రశేఖర్, మేనేజిమెంట్ టెక్నాలజీ విభాగం హెడ్ డాక్టర్ జ్యోతి తో పాటుగా సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం ఫ్యాకల్టీ సి.హెచ్ తిలక్, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. సునీత పాల్గొన్నారు.

# విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేందుకు నిరంతరం కృషి చేయాలి

## –జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి







సిటీబ్యూరో,మేజర్న్యూస్ః క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని,ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు విద్యతోపాటు క్రీడల్లో రాణించే విధంగా ప్రత్యేక శిక్షణను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఏడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ప్రణాళిక 2025-26ను సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరి మహ్మద్ షఫీఉల్లా,అధ్యక్షులు మహ్మద్ ఫహీముల్లాలతోకల్సి ఆమె కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహం,ధైర్యంగా క్రీడల్లో పాల్గొనడంపట్ల విద్యార్థులను అభినందిస్తూ గెలుపు,ఓటములను ఏమాత్రం దృష్టిలో పెట్టుకోకుండా తమ లక్ష్యంవైపు కృషి చేస్తే,గెలుపు తథ్యమని ఆమె చెప్పారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థుల అభిరుచి మేరకే క్రీడల్లో ప్రత్యేక శిక్షణను అందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా సొసైటీకి కీర్తిని తీసుకువచ్చిన 95 మంది జాతీయ స్థాయి విద్యార్థి అథ్లెట్లను అభినందిస్తూ ప్రత్యేకంగా సత్కరించారు. సొసైటీ కార్యదర్శి మహ్మద్ షఫిఉల్లా ప్రసంగిస్తూ తమ సొసైటీలో విద్యార్థులకు కేవలం విద్యను నేర్పించడమేగాక, వారిని మంచి క్రీడాకారులుగాకూడా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, బాక్సింగ్,రెజ్లింగ్ క్రీడల ప్రదర్శనలుకూడ అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు ప్రత్యేకంగా మార్చ్ ఫాస్ట్ పరేడ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్,యువజన క్రీడల సంక్షేమ అధికారి సుధాకర్,స్పోర్ట్స్ ఆఫీసర్ సోమేశ్వర్, ప్రిన్సిపాల్స్, పి.ఈ.టి.లు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థిని చదువుకు సహాయం చేసిన మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఓ పేద మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఓ పేద విద్యార్థిని చదువు కోసం రూ 30 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఉదంతమిది. వివరాల్లోకి వెళితే... మల్కాజిగిరి నియోజకవర్గం గౌతం నగర్ 141 డివిజన్ కు చెందిన శివజ్యోతి స్థానిక సెవెన్ హిల్స్ హైస్కూల్లో 10వ తరగతి చదువుతోంది. ఆర్థిక సమస్యల కారణంగా స్కూల్ ఫీజు చెల్లించలేక ఇంటి వద్దనే ఉంటుంది.ఆమె దీన స్థితిని తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వెంటనే స్పందించి స్కూల్ ఫీజు నిమిత్తం రూ 30,000 ఆర్థిక సహాయం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, శివజ్యోతి స్కూల్ కు వెళ్ళి విద్యార్థిని శివజ్యోతిని కలిసి ఆమె ఫీజు మొత్తం రూ 30,000 చెల్లించారు. సంబంధిత రశీదును ఆయన, విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, శివజ్యోతి బాగా చదువుకోవాలని,ఆమె చదువుకు ఎలాంటి ఆటంకం ఏర్పడ కూడదనే ఉద్దేశ్యంతో, ఫీజు బకాయి విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతన్న స్పందించి ఏడాది ఫీజు ఒకేసారి చెల్లించారని తెలిపారు. పేదల అభ్యున్నతికి మైనంపల్లి హన్మంత రావు కట్టుబడి ఉన్నారన్నారు. మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేద వారికి ఎల్లవేళలా అండగా ఉంటున్నా రని తెలిపారు. తామంతా అదే స్ఫూర్తితో ముందడుగు వేస్తున్నామని వెంకటేష్ యాద వ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ 141 డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, నాయకులు ఎం.డి. ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

# దృష్టి మళ్ళించి చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన టోలిచౌకి పోలీసులు

## ఏడున్నర లక్షల వస్తువుల స్వాధీనం




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ట్రేడింగ్ డబ్బుల వ్యాపార లావాదేవీల్లో గుర్తు తెలియని నిందితులు డబ్బులు డిపాజిట్ చేసేందుకు వచ్చిన ట్రేడింగ్ కార్యాలయంలో ఒకరినొకరు వాగ్వివాదానికి దిగుతూ,డబ్బులు జమచేసేందుకు వచ్చిన వారి బ్యాగులను చాకచక్యంగా తస్కరించి పరారీ అయిన ఐదుగురు నిందితులను టోలిచౌకి పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి ఏడున్నర లక్షల ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నట్లు టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను మంగళవారం తన కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దృష్టి మళ్ళించి డబ్బులను తస్కరించిన నిందితుల వివరాలను వెళ్ళడించారు. నిందితులు మహ్మద్ బిలాల్ (28),మహ్మద్ అబ్దుల్ ఆజం (30),మహ్మద్ ఏక్బాల్ (30),మహ్మద్ జమీల్ అహ్మద్ (25),సయ్యద్ మాజ్ హుస్సేన్ (23)లు అరెస్టు కాగా, అబ్దుల్‌షాహెద్(33),సయ్యద్ ఖలీల్ (43),మహ్మద్ అఖిల్ అహ్మద్ (25),సయ్యద్ ఇర్ఫాన్ (30)లు పరారీలో ఉన్నట్లు, ఈ గ్యాంగ్ అంతా కల్సి డబ్బులు ట్రేడింగ్‌లో డిపాజిట్‌చేస్తున్న వారిమీద తగిన నిఘా ఉంచి, ఎంతో చాకచక్యంగా వారివద్దనున్న డబ్బుల బ్యాగును వారి దృష్టిని మళ్ళించి, ఎంతో చాకచక్యంగా తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్న వారిలో ఐదుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రూ.7,55,000ల నగదును స్వాధీనం చేసుకుని,నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు. ఈ దాడి కేసును సౌత్-వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఎల్. రమేష్ నాయక్,డి.ఐ.జి. బాల్‌రాజ్‌తోపాటు క్రైమ్ టీమ్ పాల్గొన్నారు.